



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 275 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 11 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 275 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 11 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# ఏపీ పారిశ్రామిక ప్రగతికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్..

## సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక నిర్ణయం

- ఏపీ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు
- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలప డంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహర చన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధిం చి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుం దని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

- అమరావతి మహిళలపై వీవీఆర్ కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు
- జాతీయ మహిళా కమిషన్, ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్‌కు మంత్రి లోకేశ్ ప్రశంసలు
- కృష్ణంరాజుపై తక్షణ విచారణ, కఠిన చర్యలకు ఎన్‌సీడబ్ల్యూ ఆదేశం
- మహిళల త్యాగాలను అవమానించడం నేరంతో సమానమన్న లోకేశ్
- బాధితులకు సత్వర న్యాయం జరగాలని డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**అమరావతి మహిళలపై సాక్షి చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళుతుందని ఆయన తెలిపారు. "అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు. వారి పోరాటానికి, త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివరాలు 2లో..

## సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే

- సజ్జల రామకృష్ణారెడ్డికి నోటీసులు పంపనున్న ఏపీ మహిళా కమిషన్
- రాజధాని మహిళలపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో చర్యలు
- మంగళగిరిలో ఛైర్‌పర్సన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన అమరావతి మహిళలు
- వైసీపీ నేతలు మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన
- ఫిర్యాదు అందకముందే సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్
- విషయాన్ని జాతీయ మహిళా కమిషన్‌కు నివేదిస్తామన్న ఛైర్‌పర్సన్ శైలజ

వివరాలు 2లో..



## అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ.. థరూర్ కు షేక్ హ్యాండ్!

- ఆపరేషన్ సిందూర్" తర్వాత వివిధ దేశాలకు భారత ప్రతినిధి బృందాలు
- పాక్ ప్రేరిత ఉగ్రవాదంపై భారత్ గట్టి వైఖరిని ప్రపంచానికి వెల్లడి
- మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీతో ప్రతినిధుల సమావేశం
- తమ విదేశీ పర్యటన అనుభవాలను ప్రధానికి వివరించిన సభ్యులు
- ఉగ్రవాదంపై పోరులో జాతీయ ఐక్యతను చాటిన వివిధ పార్టీల నేతలు
- మొత్తం ఏడు బృందాల్లో 50 మందికి పైగా ప్రస్తుత, మాజీ ఎంపీలు, దౌత్యవేత్తలు

వివరాలు 2లో..



## కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్
- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్ట్
- సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మంగళగిరి కోర్టులో హాజరుపరిచిన వైనం
- గుంటూరు జిల్లా జైలుకు తరలించిన అధికారులు

**పెన్ పవర్ డెస్క్:**అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సంబంధిం చిన కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయనకు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టు నేడు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం నాడు కొమ్మినేని శ్రీనివాసరావును హైదరాబాద్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయనను వివరాలు 2లో..



## కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

- కాకాణికి 14 రోజుల రిమాండ్ విధించిన గుంటూరు సీఐడీ కోర్టు
- ఎమ్మెల్యే సోమిరెడ్డిపై అసభ్య పోస్టులపై మంగళగిరిలో కాకాణిపై కేసు
- పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టులో హాజరుపరిచిన సీఐడీ అధికారులు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:**అక్రమ మైనింగ్ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి గుంటూరు సీఐడీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.



## ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు



- ఉగ్రవాదం ప్రపంచ సమస్య... రెండు దేశాల మధ్యది కాదన్న జైశంకర్
- అనేక ఉగ్రదాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయన్న కేంద్ర మంత్రి
- ఐరోపా పర్యటనలో భారత సంతతి ప్రజలతో విదేశాంగ మంత్రి జైశంకర్ సమావేశం
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా మార్చుకున్నాయన్న జైశంకర్

వివరాలు 2లో..

## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

- గ్రాజ్ నగరంలోని ఓ పాఠశాలలో కాల్పుల ఘటన
- కనీసం 10 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- నిందితుడైన విద్యార్థి స్కూల్ టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య
- మృతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నట్లు ఓఆర్ఎఫ్ కథనం



**పెన్ పవర్ డెస్క్:**ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచే సుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్ షుట్జెన్‌గాస్సే పాఠశాలలో ఓ విద్యార్థి వివరాలు 2లో..

## ఎన్సీపీ చీలిక కలలో కూడా ఊహించలేదు: శరద్ పవార్ ఆవేదన

- పార్టీ చీలిపోతుందని కలలో కూడా అనుకోలేదన్న శరద్ పవార్
- కొంతమంది సిద్ధాంతాల వల్లే ఎన్సీపీలో చీలిక వచ్చిందని వ్యాఖ్య
- సవాళ్లను ఎదుర్కొన్న కార్యకర్తలకు పవార్ అభినందనలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- మహిళలకు 50 శాతం రిజర్వేషన్లపై దృష్టి సారించాలని సూచన
- అధికారం కోసం కాకుండా, ప్రజాసేవకే ప్రాధాన్యమన్న పవార్

**పెన్ పవర్ డెస్క్:**నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) రెండుగా చీలిన పరిణామం తనను తీవ్రంగా కలచివేసిందని, పార్టీ ఇలా ముక్కలవుతుందని కలలో కూడా ఊహించలేదని ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం అధ్యక్షుడు శరద్ పవార్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పార్టీ చీలిపోయినప్పటికీ, మొక్కవోని దీక్షతో సవాళ్లను ఎదుర్కొంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న నాయకులు, కార్యకర్తలను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ ఆరంభం నుంచి ఎన్నో ఒడిదొడుకులను, సవాళ్లను ఎదుర్కొందని శరద్ పవార్ గుర్తుచేశారు. అయినప్పటికీ, నిరుత్సాహపడకుండా పార్టీని వివరాలు 2లో..



## 'సంకరజాతి' అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్



- అమరావతి మహిళలపై సజ్జల వ్యాఖ్యలను ఖండించిన షర్మిల
- సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని తీవ్ర విమర్శ
- సొంత చెల్లికే జగన్ ప్రభుత్వంలో గౌరవం లేదంటూ వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి మహిళల విషయంలో 'సంకరజాతి' అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలను ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. సజ్జల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షర్మిల మాట్లాడుతూ, మహిళలను కించపరిచేలా సజ్జల మాట్లాడటం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. వైసీపీ పదే పదే తప్పులు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల తనపై జరిగిన సోషల్ వివరాలు 2లో..

## నన్ను చూసుకునే నాకు పొగరు... ఇక బాలకృష్ణ అంటే ఏంటో చూస్తారు



- బాలకృష్ణ 64వ పుట్టినరోజు
- బసవతారకం ఆసుపత్రిలో జన్మదిన వేడుకలు
- వయసు కేవలం అంకె మాత్రమేనన్న బాలయ్య
- తనకు పొగరు ఎక్కువని అంటుంటారని, అది నిజమేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బీఆర్ఎస్ కవితక్కను సైడ్ చేయడానికే సిద్ధమయిందా?

## వదిలించుకోవడానికే రెడీ అయ్యారా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను పార్టీలో ఎవరూ దరి చేరనివ్వడం లేదు. ఆమెను ఒంటరి చేసినట్లే కనపడుతుంది. ఈ నెల 4వ తేదీన ఇందిరాపార్కువద్ద మహా ధర్నా చేశారు. అదీ కూడా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇచ్చిందని ఆమె ధర్నాకు దిగారు. తెలంగాణ జాగృతి తరుపున కల్వకుంట్ల కవిత ధర్నాకు దిగారు. అంత వరకూ ఓకే. గతంలో కవిత ఏ కార్యక్రమం చేసినా బీఆర్ఎస్ లోని ముఖ్యమైన నేతలందరూ హాజరయ్యేవారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి మొన్నటి వరకూ కవిత జాగృతి తరుపున తలపెట్టిన కార్యక్రమానికి నేతలందరూ హాజరై ఆమెకు అండగా నిలిచేవారు. కాని కట్ చేస్తే.. ఇప్పుడు సీన్ మారింది. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ కు ఘాటుగా లేఖ రాయడం, బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తున్నారని ఆఫ్ ది రికార్డులో అన్న మాటలతో నాయకత్వం కూడా ఆమెకు దూరమయింది.

### బీఆర్ఎస్ నేతలు ఎవరూ...

కల్వకుంట్ల కవిత కూడా తాను ఒంటరిగానే ప్రయాణం చేసేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. తెలంగాణ జాగృతి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు తనకు కేసీఆర్ ఒక్కరే నాయకుడని చెప్పడం, జాగృతి తరుపున అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటూ వెళుతుండటం కొంత ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా తన సోదరుడు కేటీఆర్ పై ఆమె పరోక్షంగా చేసిన వ్యాఖ్యలతో కుటుంబానికి కూడా ఆమె దూరమయినట్లే కనిపిస్తుంది. ఆమె తన సోదరుడికి దూరం కావాలనే ఈ కామెంట్స్ చేశారు. దీంతో తెలంగాణ జాగృతి నిర్వహించే కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు ఎవరూ హాజరు కావద్దంటూ అధినాయకత్వం నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చాయట.

### అటు వైపు రాకుండా...

అందుకే కవిత ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు బీఆర్ఎస్ నేతలు ఎవరూ అటు వైపు చూడలేదు. బీఆర్ఎస్ లో ఉన్న మహిళా నాయకులు, మాజీ మంత్రులు కూడా రాకపోవడంతో కారు పార్టీ నేతలు కవితకు దూరంగానే ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉండటంతో పాటు కేసీఆర్ ఆదేశాలతోనే కవిత కార్యక్రమానికి నేతలు ఎవరూ హాజరు కాలేదని తెలిసింది. దీన్ని బట్టి చూస్తుంటే కవితకు కారు పార్టీ నుంచి సహకారం ఇక భవిష్యత్ లోనూ అందే అవకాశాలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆమెను బీఆర్ఎస్ లో ఒంటరి చేసే ప్రయత్నం ముమ్మరం అయిందని చెప్పాలి. మరి రానున్న కాలంలో అన్నాచెల్లెళ్ల మధ్య వైరం ఏ స్థాయికి వెళుతుందన్నది చూడాలి.

# నన్ను చూసుకునే నాకు పొగరు... ఇక బాలకృష్ణ అంటే ఏంటో చూస్తారు

“చాలామంది నాకు పొగరని అనుకుంటారు, అది నిజమే!... నన్ను చూసుకునే నాకు పొగరు... ఇకపై బాలకృష్ణ అంటే ఏంటో చూపిస్తాను!” అంటూ ప్రముఖ కథానాయకుడు, టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలయ్య ఇవాళ (జూన్ 10) తన 64వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ, పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తొలుత ఆసుపత్రి ప్రాంగణంలోని తన తల్లిదండ్రులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు, బసవతారకం దంపతుల విగ్రహాలకు బాలకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానుల కేరింతల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తల్లిదండ్రుల ఆశీస్సులు, అభిమానుల అండదండలతో 64 వసంతాలు పూర్తిచేసుకున్నాను. వయసు అనేది కేవలం ఒక అంకె మాత్రమే, దాని గురించి నేను పెద్దగా పట్టించుకోను. చాలామంది నాకు పొగరని, అహంకారమని అంటుంటారు. అవును, నన్ను చూసుకుంటే, నా క్రమశిక్షణ, నా అంకితభావం చూసుకుంటే నాకే పొగరుగా అనిపిస్తుంది. అందులో తప్పేముంది?” అని తనదైన శైలిలో వ్యాఖ్యానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. బిరుదులు వస్తుంటాయని, పోతుంటాయని, వాటికి తాను అలంకారమే తప్ప అవి తనకు అలంకారం కాదని, మన పని మనం నిజాయతీగా చేసుకుంటూ పోవడమే ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. బసవతారకం ఆసుపత్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, 15 ఏళ్ల క్రితం ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆసుపత్రి అభివృద్ధికి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని పేదలకు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశయం మేరకు, ఒకప్పుడు తాను కూడా మెడిసిన్ ఎంట్రన్స్ పరీక్ష రాశానని, అయితే విధి మరోలా తలచి సినిమాల్లోకి వచ్చానని, కానీ సినిమాల్లో డాక్టర్ పాత్రలు పోషించడం ద్వారా ఆ కోరిక తీర్చుకున్నానని సరదాగా వ్యాఖ్యానించారు.

# సజ్జలకు నోటీసులు పంపిస్తాం... విచారణకు రావాల్సిందే

వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంత మహిళలను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. సజ్జల రామకృష్ణారెడ్డికి త్వరలోనే నోటీసులు పంపిస్తామని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో ఆదేశించనున్నట్లు తెలిపారు.మంగళగిరిలోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజను కలిసిన రాజధాని ప్రాంత మహిళలు, సజ్జల వ్యాఖ్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. వైసీపీ నాయకులకు అమరావతి మహిళలంటే చులకన భావం ఏర్పడిందని వారు వాపోయారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అక్రమ కేసులు బనాయించి తమను తీవ్రంగా వేధించారని, ఇప్పుడు ఎన్నికల్లో ఓటమి అనంతరం ఆ పార్టీ నాయకులు తమను మానసికంగా మరింత క్షోభకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. రాష్ట్రంలో వైసీపీ కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం కావడానికి రాజధాని మహిళలే కారణమంటూ తమను కించపరిచేలా సజ్జల వ్యాఖ్యానించడం తగదని వారు హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలు తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజధాని మహిళల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అనంతరం ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ, ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్ కు కూడా వివరిస్తామని తెలిపారు. మహిళల నుంచి అధికారికంగా ఫిర్యాదు అందకముందే, మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించిందని, ఈ మేరకు ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్‌కు ఒక లేఖ కూడా రాసినట్లు ఆమె పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు మహిళల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం తగదని శైలజ అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి కమిషన్ ఎదుట హాజరై తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఆమె తేల్చిచెప్పారు.

# ఉగ్రవాదం ప్రపంచ సమస్యే... ద్వైపాక్షికం కాదు

ఉగ్రవాదాన్ని ప్రపంచ సమస్యగా పరిగణించాలని, కేవలం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక అంశంగా చూడకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఐరోపా దేశాల పర్యటనలో భాగంగా బెల్జియం, లక్సంబర్గ్‌లలో భారత సంతతి ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. చారిత్రకంగా చూస్తే, ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ఉగ్రవాద దాడుల మూలాలు పాకిస్థాన్‌తో ముడిపడి ఉన్నాయని ఆయన ఆరోపించారు. బెల్జియంలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రెవోట్ కూడా జైశంకర్‌తో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారతదేశ పురోగతి, దేశ సంపదను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జైశంకర్ వివరించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ, “ఉగ్రవాదం అనేది ఫలానా దేశానిది, మీది కాదు, నాది కాదు అని అనుకోవద్దు. ఇది ఒక ప్రపంచ సమస్య” అని ఆయన అన్నారు. మీడియా కూడా కొన్నిసార్లు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని, భారత్-పాకిస్థాన్ సమస్యను ద్వైపాక్షిక అంశంగానో లేదా కశ్మీర్ సమస్యగానో చూపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

“వాస్తవానికి ఉగ్రవాద సమస్య ఇతర దేశాలకు భిన్నంగా ఉంటుంది. కొన్ని సంస్థలు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తాయి. కానీ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా పెట్టుకుని నిర్వహిస్తున్నాయి” అని జైశంకర్ తీవ్రంగా విమర్శించారు. ఐరోపాలోని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. “యూరప్‌లో కూడా ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. కానీ, దానిని రెండు దేశాల మధ్య అంశంగా ఎవరూ చూడరు. వారి పొరుగు దేశాల్లో ఏదీ ఉగ్రవాదాన్ని అధికారిక విధానంగా పెట్టుకోలేదు. ఇది ఏ రెండు దేశాలకు సంబంధించిన అంశమని నేను భావించడం లేదు. ఉగ్రవాదం కేవలం భారత్‌కు సంబంధించిన సమస్యే కాదు. గత 20-30 ఏళ్లుగా గమనిస్తే, చాలా ఉగ్రదాడుల మూలాల దర్యాప్తులు పాకిస్థాన్‌లోకి వచ్చి ఆగిపోతాయి” అని ఆయన వ్యాఖ్యానించారు.

**అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు**

అంతకుముందు ఫ్రాన్స్‌లో పర్యటించిన జైశంకర్, అమెరికాతో వాణిజ్యపరమైన అంశాలపై కీలక ప్రకటన చేశారు. అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై విధించిన టారిఫ్‌ల సస్పెన్షన్ గడువు ముగిసేలోపే ఆ దేశంతో ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకుంటామని ఫ్రాన్స్‌కు చెందిన ‘లా ఫిగారో’ పత్రికకు వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 2న భారత్‌పై అమెరికా 26 శాతం టారిఫ్‌లు విధించగా, ఆ తర్వాత దానిని జులై 9 వరకు సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఏప్రిల్ 2 నుంచే ద్వైపాక్షిక చర్చలు ప్రారంభించినట్లు జైశంకర్ తెలిపారు.

# ఎన్సీపీ చీలిక కలలో కూడా ఊహించలేదు: శరద్ పవార్ ఆవేదన

- మొదటి పేజీ తరువాయి

నిలబెట్టుకున్నామని తెలిపారు. “కొద్ది మంది వ్యక్తుల విభిన్న భావజాలాల కారణంగా పార్టీ విడిపోయింది. దీని గురించి ఎక్కువగా మాట్లాడాలనుకోవడం లేదు. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం ఉన్నవారే పార్టీలో కొనసాగుతారు” అని శరద్ పవార్ పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో సరికొత్త రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆయన జోస్యం చెప్పారు. పార్టీలోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్లిపోతున్నారు అనే విషయాలను పట్టించుకోవద్దని, అందరూ కలిసికట్టుగా ప్రజలను ఏకం చేయగలిగితే ఎలాంటి సమస్యలూ దరిచేరవని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. “చాలా మంది నాయకులు ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారు. వారే పార్టీకి అసలైన బలం, బలగం. అధికారం గురించి ఆలోచించవద్దు. మనమంతా ఐక్యంగా ఉంటే, అధికారమే మనల్ని అనుసరిస్తుంది” అని పవార్ ఉద్బోధించారు.

మరో రెండు, మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, పార్టీ నాయకులంతా క్రియాశీలకంగా పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని శరద్ పవార్ పిలుపునిచ్చారు. ఎన్సీపీ (ఎస్పీ) కొత్త తరం నాయకులను తయారు చేసేందుకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఏయే ప్రాంతాల్లో మహిళా అభ్యర్థులను నిలబెడితే ప్రయోజనకరంగా ఉంటుందో అంచనా వేసి ప్రణాళికలు రచించాలని సూచించారు.

# ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

జరిపిన కాల్పుల్లో పలువురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పాఠశాల భవనం లోపలి నుంచి తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందింది. ఆస్ట్రియా ప్రభుత్వ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్ కథనం ప్రకారం, ఈ కాల్పుల్లో కనీసం 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్యను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. మరణించిన వారిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. కాల్పులు జరిపిన విద్యార్థి కూడా మరణించిన వారిలో ఉన్నాడని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే ఖర్ వెల్లడించారు.“డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సేలోని ఫెడరల్ అప్పర్ సెకండరీ పాఠశాలలో ఈ కాల్పులు జరిగాయని” ఆస్ట్రియా పోలీసులు సోషల్ మీడియా

ద్వారా ధృవీకరించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, పాఠశాలను పూర్తిగా ఖాళీ చేయించి, విద్యార్థులు, సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పోలీసులు ఎక్స్ ద్వారా తెలిపారు. గాయపడిన విద్యార్థులకు పాఠశాలకు సమీపంలోని హెల్మట్ లిస్ట్ హాల్ అనే ఈవెంట్స్ వేదిక వద్ద వైద్య సహాయం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గ్రాజ్ నగరం ఆస్ట్రియాలో ఆగ్నేయ ప్రాంతంలో ఉంది. ఇక్కడ సుమారు 3 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు.

# ‘సంకరజాతి’ అంటూ సజ్జల చేసిన వ్యాఖ్యలపై షర్మిల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

మీడియా దాడిని కూడా ప్రస్తావించారు. “సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా తీవ్రమైన దుష్ప్రచారం చేశారు. నేను వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెనని, ఒక మహిళనని కూడా చూడకుండా నన్ను కించపరిచారు” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అందరినీ తన అక్కాచెల్లెళ్లుగా సంబోధిస్తారని, కానీ ఆయన సొంత చెల్లికే కనీస మర్యాద దక్కడం లేదని విమర్శించారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని ఇతర మహిళలను ఆయన ఎలా గౌరవిస్తారని షర్మిల ప్రశ్నించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతల తీరుపై కూడా షర్మిల తన అసహనాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఒక మహాసముద్రంతో పోల్చిన ఆమె, అందులో మంచి వ్యక్తులతో పాటు కొంత చెత్త కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. “పార్టీ అభివృద్ధి పథంలో పయనిస్తుంటే, కొందరు దాన్ని కిందికి లాగే ప్రయత్నం చేస్తున్నారు. వారే పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నారు” అని అన్నారు. పార్టీలో క్రమశిక్షణా కమిటీ ఉందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సొంత పార్టీపైనే దుష్ప్రచారం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని షర్మిల స్పష్టం చేశారు.

# జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

- మొదటి పేజీ తరువాయి

వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావును తదుపరి చర్యల నిమిత్తం గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డికి రిమాండ్

- మొదటి పేజీ తరువాయి

టీడీపీ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై మంగళగిరిలో కాకాణిపై సీఐడీ కేసు నమోదు చేసింది. దీంతో పీటీ వారెంట్‌పై ఆయన్ను గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో కాకాణిని సీఐడీ అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు.

కాగా, గతంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి ఆయన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ కాకాణిపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై మేకల నరేంద్ర అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. పీటీ వారెంట్‌పై కాకాణిని విచారణ నిమిత్తం కస్టడీలోకి తీసుకుని నెల్లూరు నుంచి భారీ భద్రత నడుమ మంగళగిరికి తరలించారు. ఈ రోజు గుంటూరులోని కోర్టులో మాజీ మంత్రిని హాజరుపరిచారు.

# అఖిల పక్ష బృందాలతో సమావేశమైన ప్రధాని మోదీ.. థరూర్ కు షేక్ హ్యాండ్!

- మొదటి పేజీ తరువాయి

బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, ప్రతినిధి బృందాల సభ్యులు తమ పర్యటన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇచ్చి అభినందించారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇప్పటికే ఈ ప్రతినిధి బృందాలతో సమావేశమై, పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క బలమైన వాదనలను ప్రపంచానికి తెలియజేయడంలో వారు చేసిన కృషిని ప్రశంసించారు. సుమారు 50 మందికి పైగా సభ్యులతో కూడిన ఏడు ప్రతినిధి బృందాలు ఈ పర్యటనలు చేపట్టాయి. వీరిలో అధికశాతం ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కాగా, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు. ఈ బృందాలు మొత్తం 33 విదేశీ రాజధానులు మరియు యూరోపియన్ యూనియన్‌ను సందర్శించాయి.

ఈ ప్రతినిధి బృందాలలో నాలుగు పాలక కూటమికి చెందిన ఎంపీల నేతృత్వంలో పర్యటించాయి. వీటిలో రెండు బీజేపీ, ఒకటి జేడీ(యూ), మరొకటి శివసేన పార్టీలకు చెందినవి. మిగిలిన మూడు బృందాలకు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు నాయకత్వం వహించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల నుంచి ఒక్కో ఎంపీ చొప్పున ఈ బృందాలకు నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాలకు వెళ్లిన ఈ బృందాలకు బీజేపీ ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పండా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, జేడీ(యూ) ఎంపీ సంజయ్ ఝా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్సీపీ(ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే వంటివారు నాయకత్వం వహించారు. ఉగ్రవాదంపై పోరాటంలో జాతీయ ఐక్యత సందేశాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపింది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వంటి వారు కూడా పాలక కూటమి సభ్యులతో కలిసి విదేశాల్లో భారత వాణిని బలంగా వినిపించారు.

ఈ ప్రతినిధి బృందాలలో కేంద్ర మాజీ మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ వంటి ప్రముఖ మాజీ పార్లమెంట్ సభ్యులు కూడా పాలుపంచుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## కందుకూరులో ఘనంగా

# బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు, నందమూరి అభిమానులు






**కందుకూరు పెన్ పవర్, జూన్ 10:**
తెలుగు సినీ రంగంలో దిగ్గజ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా కందుకూరులో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలను అత్యంత ఉత్సాహంతో నిర్వహించారు.

**కేక్ కటింగ్, ఉచిత భోజన వితరణ**

కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లో ఉన్న అన్నా క్యాంటీన్ వద్ద ఉదయం 11 గంటలకు జన్మదిన కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అన్నా క్యాంటీన్‌లో ఉదయం, మధ్యాహ్నం, మరియు రాత్రి మూడు పూటలా పేద ప్రజలకు ఉచిత భోజనం అందించబడింది.

**సామాజిక సేవలో బాలకృష్ణ ఆదర్శం..:** ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు టీడీపీ కార్యకర్తలు బాలకృష్ణ సినిమా, రాజకీయ, సామాజిక సేవా కృషిని కొనియాడారు. బాలకృష్ణ కేవలం సినిమా రంగంలోనే కాక, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అనేక మంది పేద రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ సమాజ సేవలో అసమానమైన కృషి చేస్తున్నారు. ఆయన జీవితం మాకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్ చిలకపాటి మధుబాబు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, సవిడిబోయిన వెంకటకృష్ణ బాలకృష్ణ అభిమానులు చేకూరి వీరాస్వామి, కాకుమాని పేరయ్య,కాకుమాని మాల్యాద్రి, పిరతల బాలాజీ, వేముల లక్ష్మణ్, పచ్చవ నవీన్, అంజి, కోకిల ఖాదర్ బాషా, మధిర మధు, యర్రా ముసలయ్య, మమ్ముషా, శేఖర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

### ఇంటి పట్టాలకు అర్హులైన వారి వివరాలను

# ఆన్లైన్లో నమోదు చేయాలి

**– జిల్లా కలెక్టర్లకు సి సి ఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి సూచన**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10**
ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియను పటిష్టంగా చేపట్టడంతో పాటు ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ల కు సూచించారు. మంగళవారం విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, వర్చువల్ గా అన్ని జిల్లాల కలెక్టర్ల తో సమావేశమై పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పెండేన్సి, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, ఇంటి పట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియతదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాల్లో పిజిఆర్ఎస్ లో రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లో లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇంటి నివేశన స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఇంటిపట్టాల రీ వెరిఫికేషన్ ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పై ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వర కుమార్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస రావు, ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ చెన్న కేశవ స్వామి

# బ్రహ్మోత్సవాలు



### ఒళ్ళు గగుర్పాటు కలిగించే కంపకలి మహోత్సవం

### స్వామి వారి గ్రామోత్సవం

### కంపకల్లి మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల






**పెన్ పవర్ గిద్దలూరు జూన్ 10**
రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో గిరి పై వెలసిన శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలు గత ఐదు రోజులు గా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం పౌర్ణమి ని పురస్కరించుకుని కంపకల్లి మహోత్సవం నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని కంపకల్లి కార్యక్రమం ప్రాంతానికి వేద మంత్రోచ్ఛారాన మధ్య తీసుకు వచ్చారు. అనంతరం కంప ఉంచిన ప్రాంతంలో అర్చక స్వాములు పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోకరెడ్డి పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నియమ నిష్ఠ ల తో ఉన్న భక్తులు శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ని స్మరిస్తూ పెద్ద ఎత్తున వేసిన కంప లో పొర్లు దండాలు పెడుతూ తమ భక్తి శ్రద్ధల ను చాటుకుంటారు. భక్తులు ముళ్ళ కంప లో దొర్లటం ఒళ్ళు గగుర్పాటు కలిగిస్తుంది. 24 సంవత్సరా ల అనంతరం ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కంపకల్లి మహోత్సవం ను తిలకించారు. ఈ మహోత్సవం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ కంపకల్లి మహోత్సవం ఒళ్ళు గగుర్పాటు కలిగించే విధంగా ఉంటుంది. అనంతరం ఈ కంప లో ని మండల ను భక్తులు తీసుకు వెళ్ళి తమ ఇంటి గుమ్మాలకు పెట్టుకోవటం ఆనవాయితీ. ఈ కంప మండ ఇంటి ముందు ఉంది అంటే భూత ప్రేత పిశాచాలు దరి చేరవని ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి కి ఆలయ ధర్మ కర్తల మండలి సాధర స్వాగతం పలికారు. స్వామి కి అశోక్ రెడ్డి ప్రేత్యేక పూజలు నిర్వహించి కంపకల్లి మహోత్సవం ను ప్రారంభించారు. ఆలయ అర్చకులు కందనూరి హరీష్ కుమార్,పార్థ సారధి లు అశోకరెడ్డి కి వేదాశీస్సులు అంద చేశారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటాలు, బాజా భజంత్రీల విన్యాసాలు భక్తుల ను ఆకట్టుకున్నాయి. ఈ కంప కల్లి తిరునాళ్ళు కు ఒక ప్రత్యేక విశిష్టత ను సంతరించుకుంది.




## యోగాంధ్ర జిల్లా స్థాయి పోటీలకు విశేష స్పందన - 12-13 తేదీలలో మరికొన్ని పోటీల నిర్వహణ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10**

యోగాంధ్ర పోటీలలో భాగంగా మంగళవారం డా.పి.ఆనంద్ డిఎస్ఏ మినీ స్టేడియం నందు యంగ్, సీనియర్ కేటగిరీలో ఆసనాలు, సూర్యనమస్కారములు, ధ్యానం, ప్రాణాయామం అంశాలలో పోటీలను నిర్వహించారు. ఈ పోటిలకు విశేష స్పందన లభించింది. ఈ నెల 12, 13 తేదీలలో యోగ (గ్రూప్), యోగా పై పాటలు, పెయింటింగ్, సంక్షిప్త స్కిట్, క్విజ్, పోస్టర్ తయారీ, స్లోగన్, వ్యాస రచన, చిన్న సినిమా, ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించబడునని స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, యోగాంధ్ర కాంపిటీషన్ నోడల్ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమములో స్టెప్ సీఈఓ, నోడల్ ఆఫీసర్ యోగా పోటీలు పి. శ్రీమన్నారాయణ, పతంజలి యోగా గురువు బాల సుబ్రమణ్యం, హాజరయ్యారు. ఈ పోటీలకు ఇందిరా జ్యోతి, దేవ కుమారి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## అనంతలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ డీన్ సిడిసి చరిత్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ జి సోమశేఖర స్కాలర్ పెళ్లూరి అనంతలక్ష్మి కి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. హిస్టరికల్ స్టడీ ఆన్ విమెన్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్ర డూరింగ్ 19వ, 20వ సెంచరీ అనే టాపిక్ మీద పరిశోధన చేసినందుకు ఈ అవార్డు ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి వి ఆర్ మూర్తి, అనంత లక్ష్మి ని అభినందించారు.

## లోక్ సభ స్పీకర్ తో ఎం పి మాగుంట మర్యాదపూర్వక భేటీ

**పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మంగళవారం ఢిల్లీ లో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ను మర్యాద పూర్వకంగా కలిశారు. పలు అంశాల పై లోక్ సభ స్పీకర్ తో మాగుంట చర్చించారు.





# తెలుగుజాతికే గర్వ కారణం "పైడిమర్రి"

**దేశంలోని పౌరులందరూ సేవా నిరతిని కలిగి ఉండాలని తన ప్రతిజ్ఞ ద్వారా పైడిమర్రి గుర్తు చేయడము ఒక సామాజిక దృక్కోణము.**

**పైడిమర్రి మన తెలుగు వారు కావడం మన తెలుగు జాతికే గర్వ కారణము..**

**పాఠశాలలో వేలాదిమంది విద్యార్థులు ప్రతిజ్ఞను ఆలపించడం తెలుగు తేజానికి ప్రతీక.**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

భారత దేశం-నా మాతృభూమి ప్రతిజ్ఞ రచయిత పేరు తెలియకుండానే దాదాపు యాభై ఏండ్లు పాఠశాలల్లో ప్రతిజ్ఞని ఆలపించాం. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఉవ్వెత్తున ఎగసిపడి కెరటంలా పైడిమర్రి వెలుగులోకి వచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని పాటిస్తున్న భారతీయులకు ముందు ముందు స్వార్థపూరిత రాజకీయ నాయకులతో ప్రమాదం పొంచి ఉందని ముందే గ్రహించిన పైడిమర్రి 1962లో ప్రతిజ్ఞ రాశారు. 1965నుండి ప్రతిజ్ఞను దేశ వ్యాప్తంగా ఆలపిస్తున్నారు. జాతీయ గీతాన్ని , జాతీయ గేయాన్ని రాగయుక్తంగా ఆలపిస్తాం. వీటిని పాడటానికి కొన్ని నిబంధనలు ఉన్నాయి. వీటిని రచించిన రచయితలకు కూడా చరిత్రలో సముచిత స్థానం లభించిందని జనవిజ్ఞానవేధిక రాష్ట్రనాయకులు ప్ స్వరూపరెడ్డి పేర్కొన్నారు మంగళవారం రాచర్ల స్పందన విద్యా సంస్థ ల్లో జారిగిన పైడిమర్రి జీవిత చరిత్రను వివరించారు. జాతీయ జెండాను రూపొందించిన పింగళి వెంకయ్యకు గానీ,జాతీయ ప్రతిజ్ఞని రాసిన పైడిమర్రికి గానీ చరిత్రలో సరైన స్థానం కల్పించబడలేదని ఆవేదన వ్యక్తంచేశారు.. వీరికి వ్యక్తిగత స్వార్ధం లేకపోవడం,తాము చేసిన గొప్ప కార్యక్రమాలకు సరైన రికార్డులు లేకపోవడం వంటి కారణాల వల్ల భావి తరాలు వీరిని మర్చిపోయే ప్రమాదం ఉందన్నారు. పైడిమర్రి గొప్ప దేశభక్తుడు. మంచి రచయిత. నీతి, నిజాయితీ గల ప్రభుత్వ ఉద్యోగి. గొప్ప వైద్యుడు. మంచి మానవతావాదన్నారు11916 జూన్ 10న నల్గొండ జిల్లాలోని అన్నేపర్తి గ్రామంలో పైడిమర్రి జన్మించారు. 1962లో విశాఖపట్నం లో జిల్లా ఖజానాధికారిగా పనిచేస్తున్నప్పుడు ఆయన ప్రతిజ్ఞ రాశారు. 1965నుండి దేశ వ్యాప్తంగా విద్యార్ధుల చేత ప్రత్ఙి ఆలపించబడుతుంది. 2016లో పైడిమర్రి శత జయంతి ఉత్సవాలు జరిగాయి. ఆయన చేసిన సేవలకు ఎటువంటి పురస్కారాలు దక్కలేదన్నారు. జన విజ్ఞాన వేదిక వంటి సంస్థలు చేసిన కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకం లో ఆయన జీవిత వివరాలని పొందుపర్చిందని. పైడిమర్రి జీవిత చరిత్రను తెలుగు, ఇంగ్లీష్ , హిందీ భాషల్లో వి.జి.ఎస్ ప్రచురణ సంస్థ ముద్రించి పుస్తక రూపంలోకి తెచ్చిందని పేర్కొన్నారు. ప్రతిజ్ఞ రచయిత పేరు ఇప్పటికీ చాలా మందికి తెలియదని. 2015లో రెండు తెలుగు రాష్ట్రాల పాఠ్య పుస్తకాలలో ప్రతిజ్ఞ వద్ద ఆయన పేరుని ముద్రిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఈ పని చేయవలసి ఉందని. దేశంలో ఎక్కడా ఆయన విగ్రహాలు లేవు. కానీ ఎన్. టి.ర్ జిల్లా, తిరువూరు మండలంలో,మల్లేల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండేళ్ల క్రితం దేశంలోనే తొలి నిలువెత్తు పైడిమర్రి విగ్రహాన్ని ఆయన కుటుంబ సభ్యులు ఆవిష్కరణ చేశారన్నారు. ఇదొక మంచి పరిణామం. దేశంలోని ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రతిజ్ఞ రాసిన పైడిమర్రి పేరు ప్రజల హృదయాలలో ఎప్పటికీ పదిలంగా నిలిచే ఉంటుందన్నారు. ఆయన పేరును భవిష్యత్ తరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై వుందన్నారన్నారు. దేశానికి జాతీయ ప్రతిజ్ఞ అందించిన పైడిమర్రి పేరుతో హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ పై నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని. అదే విధంగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల పాఠ్య పుస్తకాల్లో పైడిమర్రి పేరును చేర్చవలసి ఉందన్నారు. ఆయన చిత్ర పటాన్ని పాఠశాలలలో ఏర్పాటు చేయాలని. దేశభక్తి అంటే కేవలం దేశాన్ని మాత్రమే ప్రేమించడం కాదని, దేశ ప్రజలందరిని ప్రేమించాలనే సందేశాన్ని ప్రతిజ్ఞ ఇస్తుందన్నారు. కాబట్టి ప్రతిజ్ఞను మొక్కు బడిగా గాకుండా, విద్యార్థులకు అర్థం అయ్యేలా వివరించి ఆలపింపజేయాలన్నారు. అప్పుడే పైడిమర్రికి మనం ఘనంగా నివాళులు అర్పించి నట్లౌతుందని స్వరూపరెడ్డి పేర్కొన్నారు.

# పొదిలిలో ఘనంగా కటారి రాజు జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జూన్ 10**

పొదిలిలో దివంగత పొదిలి మండల పరిషత్ అధ్యక్షులు, ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు కటారి రాజు జయంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి స్థానిక విశ్వనాథపురం లోని కటారి రాజు క్లినిక్ లో జరిగిన జయంతి వేడుకలకు, పొదిలి ఏఎంసీ చైర్మన్, జిల్లా పి ఎం పి వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇమాంస ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ పేదల డాక్టర్ గా పేరుపొందిన కటారి రాజు తనలాంటి ఎంతోమందికి వైద్యం నేర్పించి, ఉపాధి కల్పించారని కొనియాడారు వైద్యరంగం తో పాటు రాజకీయ రంగంలో కూడా తనదైన శైలిలో వ్యవహరించిన రాజు అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన చెప్పారు తెలుగు దేశం పార్టీకి నిజమైన నాయకుడిగా కటారి రాజు సేవలు అందించారని ఇమాంస ప్రశంసించారు అదేవిధంగా కటారి రాజు తనయుడు భరత్ చంద్ర కూడా తన తండ్రి నీ ఆదర్శంగా తీసుకొని, ఆయన బాటలో నడవాలని ఇమాంస ఆకాంక్షించారు తన తండ్రి వలెనే భరత్ చంద్ర కూడా వైద్యరంగం తో పాటు రాజకీయ రంగంలో కూడా రాణించాలని ఇమాంస సూచించారు ముందుగా కటారి రాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇమాంస కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ కటారి చినరాజు, కోదండరామిరెడ్డి, పి ఎం పి వైద్యులు భాస్కర్, పవన్, సందాని భాషా, ఎస్దాన్ భాష, వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మస్తాన్, ఎస్ జిలాని, వెంకటేష్, విజయ శంకర్ చంద్ర, రామాంజి, కటారి రాజు కుమార్తె మధు మనిత, కోడలు భాగ్యలక్ష్మి, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలకు త్రాగునీరు అందేలా చూడాలి

## ఆర్డబ్ల్యూఎస్ అధికారికి వినతిపత్రం అందజేసిన సిపిఐ బృందం



**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజీని ఈనెల 8 న సిపిఐ బృందం సందర్శించిందని,వాటి లోపాలను తెలియజేస్తూ ఎర్రగొండపాలెం ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ శ్రీనివాసులును కలసి సిపిఐ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లలచెరువు మండల కార్యదర్శి జివి. గురునాథం మాట్లాడుతూ సిపిఐ బృందంతో ఆదివారం సమ్మర్ స్టోరేజ్ సందర్శించామని తెలిపారు. 2008లో ఆనాటి ప్రభుత్వం తాగునీటి కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజీ నిరపంయోగంగా ఉందన్నారు. చెరువు చుట్టూ చిల్లకంప,ఫిల్టర్ సమస్య ఉందో పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరారు. పుల్లలచెరువు గ్రామంలో ఇంటింటా ఈ పథకానికి 1.25 కోట్ల రూపాయలు ఖర్చు చేసి కుళాయిలు ఏర్పాటు చేస్తే ఒక్క రోజు కూడా నీరు రావడం లేదు అన్నారు. ప్రభుత్వాలు మారాయి. అధికారులు మారినా,మాత్రం సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పథకంలో మార్పురాలేదని అన్నారు. చెన్నయ్య మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ద్వారా అన్ని గ్రామాలకు నీరు చేరనట్లయితే మంచినీటి కొరత తీరుతుందని ,బిల్లులు మారుతున్నాయే కాని,కార్యరూపం దాల్చడం లేదన్నారు. నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ సంపులు, ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రపరచాలని, త్రిపురాంతకం,ఎర్రగొండపాలెం పుల్లలచెరువు,సమ్మర్ స్టోరేజ్ పథకాలకు మరమ్మతులు ఎప్పటికప్పుడు జరిగేలా చూడాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ డీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ,త్వరగా చెరువును పరిశీలించి మరమ్మత్తులు చేపడతామని అన్ని గ్రామాలకు నీరు అందేలా పనులు చేపడతామన్నారు. జిల్లా అధికారులకు అధికారులు సమస్యలు తెలియజేసి,చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు టీ సిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే కృష్ణ గౌడ్ , ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, పుల్లలచెరువు మండల కార్యదర్శి గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జునరావు , పెద్దారవీడు మండల కార్యదర్శి పూర్ణ కంటి తిరుమలయ్య , ఎర్రగొండపాలెం సహ కార్యదర్శి వెంకట శివయ్య , సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న పోరుబాటకు తరలి రండి

**వైసీపీ యువ నాయకుడు షేక్. ఇబ్రహీం**




**పెన్ పవర్ ,కంభం జూన్ 10**

రైతన్నలకు అండగా జగనన్న పోరుబాట కార్యక్రమం బుధవారం పొదిలి లో జరిగే కార్యక్రమానికి కంభం ప్రాంతానికి చెందిన అనేకమంది అభిమానులు కార్యకర్తలు తరలిరావాలని వైసిపి యువ నాయకుడు పంచాయతీ వార్డు సభ్యులు షేక్ ఇబ్రహీం పిలుపునిచ్చారు. గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులను గమనించి రైతులకు మద్దతుగా బుధవారం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రానున్నారని ఈ కార్యక్రమం జయప్రదం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. రైతులకు అండగా కార్యకర్తలు నిలవాలని కోరారు. కావున ఈ ప్రాంతంలోని అభిమానులు కార్యకర్తలు పొదిలి తరలి రావాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి 10 వేల జరిమాన ఇరువురికి జైలు శిక్ష

**బెస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 10**

బేస్తవారిపేట మండల పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఐదుగురుని గిద్దలూరు కోర్టులో హాజరు పరిచినట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె భరత్ చంద్ర డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన అయిదు గురిలో ముగ్గురికి 10 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించడంతో పాటు ఒకరికి రెండు రోజులు మరియు మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష విధించారు. అలాగే ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు నడపకుండా లైసెన్స్ ను రద్దు చేస్తూ న్యాయమూర్తి ఈరోజు తీర్పు ఇచ్చినట్లు ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్రారెడ్డి వాహనదారులను హెచ్చరించారు.



# నాటు సార రహిత ఆంధ్రప్రదేశ్ స్థాపనే లక్ష్యం

**కొమరోలు మండలం ముత్తరాసుపల్లి గ్రామంలో నాటు సారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు కొమరోలు పోలీసులు.**







**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

గ్రామాలలో నాటు సారా తయారీ నిర్మూలించి నాటు సారా రహిత సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మార్కాపురం ఎక్సైజ్ శాఖ డిఎస్పి బలరాం పేర్కొన్నారు. నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లె గ్రామంలో మంగళవారం నాటు సారా నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఆ కార్యక్రమానికి కొమరోలు ఎస్సై నాగరాజు అధ్యక్షత వహించగా, మార్కాపురం ఎక్సైజ్ డిఎస్పి బలరాం, గిద్దలూరు ఎక్సైజ్ సీఐ జయరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా డీఎస్పీ బలరాం మాట్లాడుతూ నాటు సారా తయారీ, విక్రయాలను సమూలంగా నిర్మూలించి నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ స్థాపించేందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు .నాటు సారా తయారీ, విక్రయం చట్టరీత్య నేరమని ,అలాంటి వాటికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. గిద్దలూరు ఎక్సైజ్ జయరావు మాట్లాడుతూ ,నాటు సారా తయారు చేయడంతో పాటు ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేయటం చట్టరీత్య నేరం అని, అంతేకాక నాటు సారా తయారీకి అవసరమైన ముడి పదార్థాలను విక్రయించడం కూడా చట్టరీత్యా నేరం అవుతుందని అలాంటి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కొమరోలు ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, నాటు సారా తయారీ విక్రయాలపై పోలీసులు నిరంతరం నిఘా పెట్టారని, గ్రామ గ్రామాన తమకు సమాచారం అందించేవారు ఉన్నారని, తమ పోలీసులు కూడా మారువేషంలో గ్రామాలలో సంచరిస్తున్నారని ,అందువల్ల గ్రామాల ప్రజలు నాటు సారా తయారీ విక్రయాలను సాగించి కష్టాలు కొని తెచ్చుకోవద్దని ఆయన హెచ్చరించారు .ప్రభుత్వ నియమ నిబంధనలను వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారికి కఠిన శిక్షలు పడే విధంగా కేసులు నమోదు చేస్తామని నాగరాజు హెచ్చరించారు . ప్రజలు కూడా నాటు సారా తయారీ విక్రయాలను సాగించే వారి సమాచారాన్ని తమకు తెలియజేసి నాటు సారా రహిత సమాజ స్థాపనకు సహకరించాలని కోరారు. తాటిచెర్ల గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు, కొమరోలు పోలీసులు ఇళ్లలో ,గడ్డివాములలో, రహస్య ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు పోలీసులు ,ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు..



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు నట వారసుడు బసవతారక కాన్సర్ హాస్పిటల్ చైర్మన్, హిందూపురం శాసనసభ్యులు, పద్మశ్రీ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు , స్థానిక శాసనసభ్యులు కేక్ కట్ చేసి నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు . నందమూరి బాలకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కేవలం నటననే కాకుండా, మంచి సేవా దృక్పథంతో బసవతారక కాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ 50 ఏళ్లుగా విలక్షణమైన నటనతో అలరిస్తున్న బాలకృష్ణ భవిష్యత్తుతో మరెన్నో చిత్రాలు చేస్తూ అఖండ -2 ఘన విజయం సాధించాలని కోరుకుంటూ గిద్దలూరు నియోజకవర్గం తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, ప్రజా ప్రతినిధులు, నందమూరి అభిమానులు పాల్గోన్నారు.

## 16 మంది దివ్యాంగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10**

2021-22 గ్రూప్-4 నియామకం పొందిన 16 మంది దివ్యాంగ అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమం లో 2021-22 గ్రూప్-4 అంధుల విభాగంలో జూనియర్ అసిస్టెంట్ :2 పోస్టులకు మాట్రన్ కం స్టోర్ కీపర్: 1 పోస్టునకు, 2022-23 సంవత్సరానికి గాను గ్రూప్ -4 విభాగంలో బదిరులకు 1 జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్.. టెక్నికల్ పోస్టు పోస్టులకు, క్లాసు-4 పోస్టుల విభాగంలో 10 పోస్టుల కు అంధుల విభాగంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్: 2 పోస్టులకు, వాచ్ మెన్: 2 , సేవిక: 1, బదిరుల విభాగంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్: 1 పోస్టు, శారీరక అంగ వైకల్యం విభాగంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్: 1 పోస్టు, కామాటి: 1 పోస్టునకు జిల్లా కలెక్టర్ నియామకంఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతు సదస్సు

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు మండలం కొత్తపల్లి గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొంబాయి కార్పొరేట్ సెంటర్ నుండి ఏజీఎం ముఖేష్ కుమార్ సింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ముఖేష్ కుమార్ సింహ మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్లు అగ్రి లోన్లను ఉపయోగించుకొని ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సీతారామారావు అగ్రి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి గిద్దలూరు వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ రెడ్డి కొత్తపల్లి గ్రామస్తులు రైతుల పాల్గొన్నారు.




# బాలయ్య జన్మదినం పేదల జీవితాలకు పర్వదినం

**బాలకృష్ణ పుట్టిన రోజు వృద్ధ మహిళకు 32 వేలు ఆర్థిక సాయం**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ షహనాజ్, సర్దార్ భాష ఆధ్వర్యంలో సినీ హీరో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 65 వ జన్మదినోత్సవం సందర్భంగా ట్రస్ట్ ఆవరణలో దివ్యాంగుల సమక్షంలో ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ నటన, రాజకీయంగా నాన్నకు తగ్గ వారసుడు, అమ్మ జ్ఞాపకంగా నాన్న ఆశయ సాధనకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎందరో అభాగ్యులకు ఆపద్బాంధవుడు నందమూరి బాలకృష్ణ జీవితం స్ఫూర్తిదాయకం అని సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పేర్కొన్నారు. అభిమానులే కాకుండా ప్రతీ ఒక్కరూ మా బాలయ్య అనే పద్మభూషణుడు అవార్డు గ్రహీత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష మాట్లాడుతూ సీనియర్ ఎన్టీఆర్ అభిమాని పేరు చెప్పని ప్రవాస భారతీయుడు ఆర్థిక సహకారంతో ఏ ఆధారం లేని వృద్ధురాలు భవానికి జీవనోపాధికి వైద్య ఖర్చులకు నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. సినీ హీరో బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ట్రస్టు గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## సియస్‌పురం టిడిపి కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 10**

చంద్రశేఖరపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం శాసనసభ్యులు పద్మశ్రీ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మ దిన వేడుకలు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు భారీగా పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బాలకృష్ణ సినీ, రాజకీయ జీవితాన్ని కొనియాడారు. బాలకృష్ణ సినీ రంగమునకు మాత్రమే అంకితం కాకుండా ప్రజలు క్యాన్సర్ బారిన పడి ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ప్రజలకు సేవ చేయాలనే దృక్పదంతో బసవతారక క్యాన్సర్ హాస్పటల్ స్థాపించి ఎంతోమంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు.అనంతరం మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్ సి మాలకొండయ్య, యూనిట్ ఇన్చార్జులు చావా చంద్రశేఖర్, కోనంగి వెంకట కొండయ్య, బత్తుల వెంకటాద్రి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కువ్వారపు యేసు రత్నం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ బాషా, కామనబోయిన వెంకటస్వామి, గడ్డం సుబ్బారెడ్డి ఎనుముల రమణారెడ్డి, గొర్ల అల్లూరయ్య, సందలూరి బాలకాశయ్య, కాశయ్య, చింతం నాగభూషణం, యేసు రంగస్వామి, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం ఎస్సీ అంగన్వాడీలో కిషోర్ బాలికల సమ్మర్ క్యాంపులు ముగింపు కార్యక్రమం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూన్ 10**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని ఎస్సీ అంగనవాడి కేంద్రం నందు కిషోర్ బాలికల సమ్మర్ క్యాంపుల ముగింపు కార్యక్రమం మంగళవారం స్థానిక అంగన్వాడీ కార్యకర్త కోడి రాణి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ కమల కుమారి మాట్లాడుతూ కిషోర్ బాలికలు ఆరోగ్యం వంతులుగా ఉండాలంటే మంచి పోషకాహారాలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆమె అన్నారు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి కిషోర్ బాలికలకు వివరించడం జరిగింది, బాల్య వివాహాలు అరికట్టాలని 18 సం. నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో అంగనవాడి తల్లులు బాలింతలు గర్భవతులు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంజమ్మ , సచివాలయం మహిళా పోలీస్ అనంతలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, సుహాసిని దొడ్డ రామలక్ష్మి కుమారి, కోడి రాణి, ఆయా కే విశ్రాంతమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 11వ తేదీ రాజుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**గ్రామాలలో ఆర్ డి ఎస్ ఎస్ కొత్త లైను ఏర్పాటు చేస్తున్న కారణంగా సరఫరా నిలిపివేత**



**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

కొమరోలు మండలం రాజుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 11వ తేదీ బుధవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయను న్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. రాజుపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఆర్ డి ఎస్ ఎస్ కొత్త లైను ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆయన తెలిపారు. కొత్త లైను ఏర్పాటు సజావుగా సాగేందుకు వీలుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తుందని ఆయన చెప్పారు. రాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని రాజుపాలెం, వెంకటాపురం, ద్వారకచర్ల, రౌతుపల్లె ,ముక్తాపురం, వెన్నంపల్లి, బసువుపల్లి ,నరసింహునిపల్లి,,కిష్టం పల్లి ,లింగారెడ్డిపల్లి ,గ్రామాలకు ఆర్డీఎస్ఎస్ కొత్త లైను ఏర్పాటు చేస్తున్నందువల్ల ఆ గ్రామాలకు బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు .కావున ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా షైనింగ్ ప్రతిభ అవార్డులు అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 10**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ జిల్లా కేంద్రంలో నిర్వహించిన షైనింగ్ ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా చంద్రశేఖరపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేశారు పెద్దరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తెల్లగొర్ల సంజయ్, నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ షేక్ అఫీజా, పెద్ద రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ బత్తిని యశస్వి, చంద్రశేఖరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ భవనాసి సహస్ర లక్ష్మి,శీలంవారిపల్లి కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ దాలు నందిని లు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాలో ప్రతిభా అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రతిభను గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల ఇలాంటి అవార్డులు వారి భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు ఉపాధ్యాయుల విద్యాబోధన కృషి విద్యార్థుల పట్టుదల ఫలితముగా పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.



# కొమరోలు తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కాపురం సబ్ కలెక్టర్

## కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చిన సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్

## అల్లినగరం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు గుర్తించిన స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

కొమరోలు తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్ ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు .కొమరోలు మండలం అల్లినగరం గ్రామ సమీపంలో ఏర్పాటు చేయ తలపెట్టిన సోలార్ ప్లాంట్ కు గుర్తించిన స్థలాన్ని పరిశీలించడంతోపాటు, కొమరోలు పట్టణంలోని రెండు సర్వే నెంబర్లకు సంబంధించిన స్థలాలను పరిశీలించేందుకు వీలుగా మార్కాపురం సబ్ కలెక్టర్ మంగళవారం కొమరోలు వచ్చారు. ఆ సందర్భంగా ఆయన మొదట తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి కి, సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రికార్డులు భద్రపరిచే గదిలో ఏర్పాటుచేసిన ఫైళ్లను ర్యా కులలో భద్ర పరచాలని ఆయన సూచించారు. తాసిల్దార్ కార్యాల నిర్వహణ, తాసిల్దార్ భాగ్యలక్ష్మి పని తీరు, సిబ్బంది పనితీరు పట్ల సబ్ కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ భాగ్యలక్ష్మి ,మండల సర్వేయర్ పఠాన్ సిలార్ ఖాన్, కొమరోలు ఒకటి విఆర్ఓ ఎం పాండు తో కలిసి కొమరోలు పట్టణంలో 22%బి% కింద అందిన ఫిర్యాదు మేరకు పరిశీలించేందుకు వెళ్లారు. కొమరోలు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో 400/2 సర్వే నెంబర్ లోని స్థలాలు పట్టా పొలాలు కాగా, అయితే సర్వే నెంబర్లు స్థలాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించినవిగా రెవెన్యూ రికార్డులలో నమోదు చేశారు. అలాగే 396/2 బి1 సర్వేనెంబర్ లోని పొలాలు పట్టా పొలాలు కాగా అవి కూడా ప్రభుత్వ పొలాలుగా రెవిన్యూ రికార్డులను నమోదయ్యాయి. ఆ మేరకు పట్టా పొలాలు గల లబ్ధిదారులు గతంలో అర్జీలు దాఖలు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరారు. సదరు రెండు సర్వే నెంబర్లను కూడా మార్కాపురం సబ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అల్లినగరం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు గతంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి, మండల సర్వేయర్ సిలార్ ఖాన్,,విఆర్వోలు స్థల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పించారు .మార్కాపురం సబ్ కలెక్టర్ అలినగరం గ్రామానికి వెళ్లి సదరు స్థలాన్ని కూడా పరిశీలించారు. తాటిచెర్ల మోటు సమీపంలో గల వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలని గతంలో అందిన అర్జీ మేరకు సబ్ కలెక్టర్ ఆ స్థలాన్ని కూడా పరిశీలించారు కొమరోలు తాసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ సందర్శించిన కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్లు పెద్ద దేవనాయక్ ,రంగనాయకులు, శ్రీవిద్య ,మండల సర్వేయర్ సిలార్ ఖాన్ ,కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల గ్రామంలో ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

### అనుమానిక ప్రదేశాలలో దాడులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 10**

నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ దాసరి బాలయ్య ఆధ్వర్యంలో మార్కాపురం గిద్దలూరు ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది మంగళవారం కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామంలో ఆకస్మిక దాడులు తనిఖీలు నిర్వహించారు. మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ దాసరి బాలయ్య, గిద్దలూరు ఎక్సైజ్ సీఐ ఎం జయ రావు ఆధ్వర్యంలో సిబ్బంది ఎర్రగుంట్ల (ఏ కేటగిరి) గ్రామంలో అనుమానిత ప్రాంతాలలో ఇళ్లలో దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. అయితే ఆ సందర్భంగా ఎలాంటి కేసులు లభించలేదని అధికారులు తెలిపారు. అదే గ్రామంలోని నాటు సారా కేసులకు సంబంధం ఉన్న పాత ముద్దాయిల ఇళ్లలో కూడా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆ సందర్భంగా కూడా ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెప్పారు. అనంతరం ఆ గ్రామంలో నాటు సారా నిర్మూలన పై ప్రచారం కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నాటు సారా తయారీ, విక్రయాలు, రవాణా చట్టరీత్యా నేరమని అలాంటి వాటికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు .ఆ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### గ్రామాల్లో సమర్థవంతమైన నాయకత్వం ఉన్నప్పుడే పార్టీ బలోపేతం

### గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల సమర్థవంతమైన నాయకత్వం వల్లనే పార్టీ బలోపేతం అవుతుందని ప్రతి ఒక్కరూ అందుకు సమిష్టిగా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ విధి విధానాలకు అనుగుణంగా సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముకుంట్ల రామసుబ్బయ్య , సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమాన

### 6 నెలలు డ్రవింగ్ తాత్కాలికంగా లైసెన్స్ రద్దు

### జైలుశిక్ష కొందరికి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర " డ్రంక్ అండ్ డ్రైవ్ " కేసుల్లో నలుగురికి పదివేల రూపాయల జరిమానా విధించారు. వీరిలో ఒకరికి 6 నెలల పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్ ను తాత్కాలికంగా రద్దు పరుస్తూ తీర్పునిచ్చారు. ఇద్దరికీ ఐదు రోజుల జైలు శిక్ష , ఇద్దరికీ మూడు రోజుల పాటు జైలు శిక్షను విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు.

## కోర్ట్ సమయం ముగిసే వరకు కోర్టులో నిలబడాలని మహిళకు ఆదేశం 5 వేలు జరిమానా

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10**

గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర , బాలిక కు అట్లకాడతో వాతలు పెట్టిన క్రిమినల్ కేసులో కృష్ణంశెట్టిపల్లె కు చెందిన నిందితురాలు మౌనికకు ఒక రోజు మొత్తం కోర్టులోనే " నిలబడేలా ఉండే శిక్ష " మరియు రు 5,000 / ఆ బాలికకు నష్ట పరిహారం చెల్లించేలా తీర్పు చెప్పారు.

## ఉప్పలపాడు గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో గ్రామసభ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 10**

చంద్రశేఖరపురం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు ఇండ్ల చెన్నమ్మ ఆధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ పాల్గొన్నారు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజల సమస్యల పై చర్చించారు రైతుల భూ సమస్యలు ఉపాధి అవకాశాలు ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా పెద్ద మస్తాన్ మాట్లాడుతు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 లో ఉత్తరప్రదేశ్ కాన్పూర్ లో స్థాపించి బడుగు బలహీన వర్గాలు జీవించుటకు భూముల హక్కుల కోసం ప్రజా పోరాటం చేసిందని, రైతులు పేదలు తమ జీవితాధారమైన భూములను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేసిందని గుర్తు చేశారు ఈ పోరాటానికి ప్రధాన కారణం ప్రభుత్వ విధానాలు మరియు జమీందారు వ్యవస్థ వేలాదిమంది రైతులు భూములు కోల్పోయే పరిస్థితిలో ఉన్నారు ప్రజల కోసం ప్రతిఘటిస్తూ రైతు సంఘాల నేతృత్వంలో నిరసనలతో కూడిన అనేక పోరాటాలు చేశారని వారికి గ్రామస్తులు కార్మికులు కలిసి రైతులకు మద్దతుగా నిలిచారని తెలిపారు ఉద్యమకారులపై బలవంతంగా దాడులు చేసినప్పటికీ పట్టుదల తగ్గలేదని తెలిపారు ఈ ఉద్యమం అనంతరం భూమి పునరాలోచనపై చర్చలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు నాటి నుండి నేటి వరకు ఆధికారం లేకపోయిన పేద బడుగు బలహీన వర్గాల రక్షణ, భూమి, భుక్తి కొరకు ఆదే సూర్తితో పోరటాలు చేస్తున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు నేటికి పార్టీ ఏర్పడి 100 సవత్సరాలు వైన సందర్భంగా శాఖ నుండి రాష్ట్ర మహాసభలు పార్టీ నాయకులు కార్యకర్తలు పేద ప్రజలు పండుగగా ఎంతో ఉత్సాహంగా మహాసభ లు జరుపు కొనుటకు రావాలని పిలుపునిచ్చారు జూన్ 21.22.23న జిల్లా మహాసభలు దర్శిలో జరుగుతాయని, రాష్ట్ర మహాసభలు ఒంగోలు పట్టణంలో ఆగష్టు 23.24.25 తేదీన జరుగుతున్నాయని మేధావులు పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు ఆధిక సంఖ్యలో పాల్గొని ఆగస్టు 23 న ఒంగోలు లో జరుగు మహాసభ ర్యాలీలో భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సియస్ పురం మండల జాయింట్ కార్యదర్శి యస్ కె వై మౌలిలి, గోవిందు, పోలమ్మ, నారయణ, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## మోపాడులో కిషోరి వికాసం




**కందుకూరు పెన్ పవర్,జూన్ 10**

మోపాడు అంగన్వాడీ సెంటర్ లో కిషోరీ వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్ ప్రభావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మీటింగ్ లో ముఖ్యం గా బాలికల అభివృద్ధి ఆరోగ్యం విద్య తదితర అంశాల పై చర్చించారు.చైల్డ్ మ్యారేజ్ గురించి యోగ ప్రాముఖ్యత గురించి బాలికలకు వివరించారు. బాల్య వివాహ రహిత గ్రామం గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేస్తూ కిషోర బాలికలకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ శ్రీలత, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్న కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని ముత్తుముల జోష్ణవి..

### జోష్నవిని అభినందించిన కొమరోలు ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, ఉపాధ్యాయులు,సిబ్బంది





**కొమరోలు పెన్ పవర్ జూన్ 10.**

కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు562 మార్కులు సాధించిన ముత్తుముల జోష్ణవి సోమవారం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా చేతుల మీదుగా ప్రతిభ అవార్డు అందుకున్నది. కొమరోలు మండలం కసినేపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల మధుసూదన్ రెడ్డి కుమార్తె జోష్ణవి కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో 10వ తరగతి వరకు చదువుకున్నది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కూడా అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధిస్తూ చురుకైన, తెలివిగల విద్యార్థినిగా గుర్తింపు పొందింది కాగా ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో జోష్ణవి అన్ని పరీక్షలను సంతృప్తికరంగా రాసింది. ఆ ఫలితాలలో జోష్ణవికి 600కు 562 మార్కులు వచ్చాయి. దీనితో జోష్ణవి మండల టాపర్ గా, పాఠశాల టాపర్గా నిలిచింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభ అవార్డులు అందించి వారిని ప్రోత్సహిస్తున్నది .అందులో భాగంగా ముత్తుముల జోష్ణవి ప్రతిభ అవార్డుకు ఎంపికయింది. సోమవారం ఒంగోలులో నిర్వహించిన ప్రతిభ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జోష్ణవి జిల్లా కలెక్టర్ తో పాటు పలు అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రతిభా అవార్డు అందుకున్నది. జోష్ణవికి అవార్డు లభించడం పట్ల ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇక కొమరోలు ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని కుమార్, రహమత్ ,నిర్మల కుమారి ,నిర్మల కుమార్ ,తో పాటు పలువురు ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్ సాంబశివరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ జోష్ణవిని అభినందించారు. జోష్ణవి గొప్ప చదువులు చదువుతూ మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



మాచర్ల జూన్ 10 (పెన్ పవర్ న్యూస్ )

సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకలు నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షులు గాజులకు చెన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గాజుల చెన్నయ్య మాట్లాడుతూ సినీ రంగంలో చరిత్ర సృష్టించడమే కాకుండా, తనదైన శైలిలో రాజకీయంలో కూడా ప్రతిభ కనబరుస్తూ హిందూపురం ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించాడన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు బాలయ్య మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్యాన్సర్ రోగుల కోసం బసవతారక వైద్యశాలను కొనసాగించటం అభినందనీయమన్నారు. మాచర్లలో నందమూరి బాలకృష్ణ అసోసియేషన్ అధ్యక్షునిగా 25 సంవత్సరముల నుండి కొనసాగిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 25 సంవత్సరాల నుండి సహకరిస్తున్న కమిటీ సభ్యులకు, నందమూరి అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో పలువురు రోగులకు కాయలు, రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె.పి చారి, షేక్ అబ్దుల్లా, షేక్ ఫరీద్, పలసా వెంకన్న బాబు, షేక్ నాగూర్ వలి, గొడుగు శ్రీను, షేక్ ఖలీల్, ఉప్పుతోళ్ల అంజి, మేళ్ల వాగు గురులింగం, షేక్ ఖాసిం, తాళ్ల మణికంఠ, నాగరాజు, అక్కెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి టూ టౌన్ సెంటర్లో టౌన్ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలోఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

**పుట్టినరోజు వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు మరియు పులిహోర పంపిణీ చేసిన కూటమి నాయకులు**



కారంపూడి జూన్ 10 మంగళవారం (పెన్ పవర్ న్యూస్)

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65 పుట్టినరోజు సందర్భంగా కారంపూడి పట్టణంలో ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో పుట్టినరోజు ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ మరియు మండల పరిధిలోని కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరు పుల్లయ్య మాట్లాడుతూ రాజకీయ జీవితంలోనూ. సినీ జీవితం లోను తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని ఓటమిరుగని అలసిపోని ఎవరికి తలవంచని ఎప్పటికీ బాల నటుడిగా అన్నట్టుగా అనిపించే నందమూరి బాలకృష్ణ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామంటూ కేక్ కట్ చేశారు అనంతరం దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు అందజేసి పులిహార పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోళ్ళ సురేష్ చప్పిడి రాము. మునుగోడు సత్యం మహిళా అధ్యక్షురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి. కారంపూడి సర్పంచి సరస్వతి బాయి. బాలు నాయక్. మస్తాన్ జానీ. ఎస్పీఆర్ కృష్ణ ఇండ్ల శీను నాగేటి హనుమయ్య సాగినబోయిన నాగరాజు రాజధాని శీనుమరియు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ర్యాలీ.

పెన్ పవర్, చల్లపల్లి, జూన్, 10

అంగన్వాడీ పిలుస్తోంది రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడి చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని సచివాలయం మూడు పరిధిలో అంగన్వాడి పిలుస్తుంది. కార్యక్రమాన్ని నిర్వహించారు రామానగరం పురవీధులలో ర్యాలీ నిర్వహించి చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రాంతమ్మ అంగన్వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఐసిడిఎస్ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు విద్యకు పునాది అంగన్వాడీ కేంద్రాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చదువుకున్న ఎందరో నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అంగన్వాడీ కేంద్రాల లో అక్షరాలు దిద్దడం నేర్పటమే కాకుండా జ్ఞాన శక్తి పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ స్కూళ్ల కన్నా అంగన్వాడీ కేంద్రాలు అన్ని సదుపాయాలతో నెలకొల్పడం జరిగిందని ప్రైవేట్ స్కూళ్ళకు దీటుగా అంగన్వాడీలలో విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు వారి పిల్లలను అంగన్వాడీలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగపర్చుకోవాలని కోరారు ఈ ర్యాలీలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత సరిత లీలావతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**– విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ –పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి**

**50 వేల మందికి పైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం**









పెన్ పవర్, జూన్ 10, అద్దంకి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు . అద్దంకి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ముందుగా అద్దంకి పట్టణంలో 1.50 కోట్లతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నియోజకవర్గంలో ఐదు ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణ పరిధిలో సుమారు 1.50 కోట్ల రూపాయలు వెచ్చించి ఆసుపత్రిని నిర్మించినట్లు తెలిపారు . ఈ నెలాఖరుకి నియోజకవర్గం పరిధిలోని మరో 4 ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు మేదరమెట్లలో త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపిన మంత్రి. గడిచిన ఏడాది కాలంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మందికి పైగా ఆర్థిక సాయం పొందారని మంత్రి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 700 మందికి పైగా సీఎంఆర్ఎఫ్ తో లబ్ధిపొందారని మంత్రి రవికుమార్ గుర్తు చేశారు.

అనంతరం అద్దంకి మండలం గోవాడ గ్రామ పరిధిలో నామ్ ఎక్స్ప్రెస్ వే రాష్ట్రీయ రహదారి నుండి గోవాడ గ్రామానికి 1.20 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. తొలి దశలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గంలో రోడ్లు వేశామని, మరో 7.5 కోట్లతో రెండో దశలో రహదారుల వేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. కేంద్ర నిధులను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. పనికి ఆహార పథకం కింద వచ్చే నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆయన వాపోయారు. అన్ని ప్రాంతాలకు తాగునీరు సరఫరా, రోడ్ల నిర్మాణం, మరమత్తులతో పాటు మొత్తం 175 నియోజకవర్గాల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అంతేకాకుండా అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిపివేసిన అభివృద్ధి పనులన్నింటినీ మరలా ప్రారంభించి పూర్తి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కొటికలపూడి పంచాయితీ, పార్వతీపురం గ్రామ పరిధిలో జల జీవన్ మిషన్ కింద సురక్షిత మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్థానికులతో ఆత్మీయ సంభాషణ చేశారు. పలు అంశాలను ప్రజల వద్ద ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు నియోజకవర్గంలోని అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సామాన్యులకు పెద్ద పీట**

రాజకీయ పార్టీలకు అతీతంగా పల్నాడు ప్రాంతం ప్రజల్లో తనకంటూ ఒక సొంత బ్రాండ్ క్రియేట్ చేసుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాల్లోనూ తనకంటూ ప్రత్యేకత చూపిస్తున్నారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ కోట్లాది రూపాయిల అభివృద్ధి పనులను కూడా వారితోనే ప్రారంభం చేయిస్తూ. ప్రజల అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలను తీర్చుతున్నారు. అందుకే పల్నాడు ప్రాంత ప్రజలు కూడా తమ అభిమాన నేతను గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తుండటం మంత్రిపై ఉన్నటువంటి విశ్వసనీయత ప్రజలు చూపుతున్నారు.

# అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మహిళల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..





చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 10 :

చిలకలూరిపేట: అమరావతి రాజధాని ప్రాంత మహిళల పట్ల ఇటీవల ఒక ప్రముఖ ఛానెల్ నందు కొంత మంది వ్యక్తులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ ఈరోజు స్థానిక మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు సామాజిక కార్యకర్తలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీ ఎన్ ఆర్ టి సెంటర్ నందలి రైతు బజార్ వద్ద ప్రారంభమై గడియారం స్తంభం వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్నవారు ప్లే కార్డులు పట్టుకొని "మహిళలపై దుర్మార్గపు వ్యాఖ్యలు తక్షణం ఆపాలి", "సమాజం మహిళలను గౌరవించాలి" అనే నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ,మహిళల గౌరవానికి భంగం కలిగించే ఇటువంటి వ్యాఖ్యలు క్షమార్హం కాదని,ఇటువంటి వ్యాఖ్యలను చేసేవారిని చూస్తూ,సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి మిరియాల రత్నకుమారి మాట్లాడుతూ, "మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాక, మొత్తం సమాజాన్ని తక్కువగా చూపే చర్య" అని పేర్కొన్నారు. ఈ దుర్మార్గపు వ్యాఖ్యలు చేసిన వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి పోపురి లక్ష్మి మాట్లాడుతూ,మహిళలను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన వారిని సమర్థించిన సజ్జల రామకృష్ణ రెడ్డి, ఛానెల్ నిర్వాహకురాలు అయిన భారతి రెడ్డి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ అనే తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడి పై నిమిషాలలో చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని చూసి సాక్షి యాజమాన్యం సిగ్గు తెచ్చుకోవాలని, మహిళలపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వారిని ఇంకా కాపాడుతున్న సాక్షి యాజమాన్యం భారతి రెడ్డి ఒక్క సారి వారు చేస్తున్న చర్యలపై పునరాలోచించు కోవాలని తెలిపారు. మహిళల పై ఇంకోసారి తప్పుడు వ్యాఖ్యలు చేయాలి అంటే భయపడే విధంగా చట్టాలు మరింత కఠినతరం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు, మహిళా సంఘాల వారు, నాయకులు,తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సాక్షి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి



మాచర్ల జూన్ 10 మంగళవారం (పెన్ పవర్ న్యూస్)

అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి టీవీలో కథనాన్ని ఖండిస్తూ మాచర్ల కూటమి నాయకులంతా మంగళవారం నల్ల రిబ్బన్లతో భారీగా నిరసన తెలియపరిచారు ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మదర్ సాహిబ్. ఎనుముల కేశవరెడ్డి. యాగంటి మల్లికార్జున రావు. మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి నర్రా గురవారెడ్డి. పోలూరు నరసింహారావు మాచర్ల వాసు. షేక్ మోసిన్. జల్లెల కొండలు. గుండాల శ్రీనివాసరావు. కొమ్మెర అనంత రాములు. వారు మాట్లాడుతూ దేవతల రాజధానిగా అమరావతిని కొలుస్తున్న తరుణంలో సాక్షి టీవీలో విశ్లేషకుడు కొమ్మినేని. కృష్ణంరాజు రాజధాని లో వేశ్యలు ఉన్నారంటూ దుర్మార్గమన్నారు పథకం ప్రకారమే రాజధాని ప్రాంత మహిళలను కించపరిచేందుకు వారు విశ్లేషణ ఆరోపించారు వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి చేపట్టిన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కోసాగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కొమరం దుర్గ రావు కూటమి నాయకులు కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## నేడు సుజాతనగర్ పరిసరాల్లో విద్యుత్ అంతరాయం

క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10

విద్యుత్ మరమ్మత్తుల ( ట్రీ కటింగ్) కారణం వలన బుధవారం ఉదయం 7 గం నుండి మధ్యాహ్నం 12 గం వరకు సోనియాగాంధీ నగర్, సుజాతనగర్, చెన్నకేశవమాన్యం, ఎన్ టి ఆర్ పార్క్, రెవెన్యూ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## నేడే చదరంగం పోటీలు

గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10

యువ ప్రగతి పథం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు శాఖా గ్రంధాలయఆవరణలో బుధవారం ఉదయం 9:00గంటలకు చదరంగ పోటీలు నిర్వహించనున్నారు ఈ పోటిల్లో ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగలరని యువ ప్రగతి పథం సంస్థ వ్యవస్థాపకులు సయ్యద్ ఫరూఖ్ తెలిపారు పూర్తి వివరాలకు క్రింది చరవాణి నెంబర్ ను 6303663787 సంప్రదించాలని కోరారు.

## గిద్దలూరు మున్సిపల్ నూతన కమిషనర్గా ఈవి రమణబాబు

గిద్దలూరు పెన్ పవర్ జూన్ 10

గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా ఈవి రమణబాబు ని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఈయన నందిగామ మున్సిపాలిటీ మేనేజర్ గా విధులు నిర్వర్తించారు. అయితే ప్రస్తుతం గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఐ శ్రీనివాసులు ను పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ మున్సిపల్ శాఖ ఉన్నతఅధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఆడబిడ్డలను, అవమానపరిస్తే ఉపేక్షించేది లేదు..

## తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి.రాచకొండ లక్ష్మయ్య



పెన్ పవర్, గుంటూరు. జూన్, 10: గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నశీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇమని సెంటర్లో గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఈ సందర్భంగా మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భారతి రెడ్డి నువ్వు ఒక మహిళ వేనా, సాక్షి ఛానల్లో మహిళలను కించపరిస్తే నువ్వేం చేస్తున్నావ్ మహిళలను అత్యంత జుగుప్సాకరమైన భాషలో దూషించిన సాక్షి ఛానల్ కొమ్మినేని, వైసీపీ ఎర్నలిస్టు కృష్ణంరాజులపై చర్యలు తీసుకోవాలంటూ మ మహిళలు డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు వైయస్ భారతి రెడ్డి క్షమాపణ చెప్పాలి మాజీ సలహాదారుడు సజ్జల వ్యాఖ్యలను ఖండించకపోక మహిళలను సంకర జాతి అనటం వారి వివేకానికి వారి అజ్ఞానానికి నిదర్శనమని మహిళలు తలుచుకుంటే నువ్వు పాతాళానికి వెళ్లడం ఖాయమని ముక్తకంఠంతో జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు,సాక్షి ఛానల్ సాక్షి దినపత్రిక మూసివేయాలంటూ గుంటూరు తూర్పు నియోజకవర్గం గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు,అనంతరం సాక్షి దినపత్రికలను దగ్ధం చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి సాక్షి ఎండి భారతి రెడ్డి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ చనక్కాయల రాజకుమారి 56వ డివిజన్ శ్రీనివాసరావు గౌడ సాధికార అధ్యక్షులు శంకరు జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ పెద్ద ఎత్తున కూటమి మహిళలు పాల్గొన్నారు.

# సీసీఎల్ఏ కమిషనర్ తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

నాలుగు గ్రామాల రైతుల సమస్య త్వరితగతిన సమస్యను పరిష్కరించండి

పట్టాల మంజూరు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వండి

భేటీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10**

ఇనాం భూముల సమస్య పరిష్కారానికి సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) కమిషనర్ జి. జయలక్ష్మి తో మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం గత 70 నుండి 80 సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న ఇనాం భూములకు రైతువారీ పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు మండలంలోని లక్కవరం, జంగమహేశ్వపురం, పర్చూరు మండలంలోని ఏదుబాడు, చెన్నుంబొట్ల అగ్రహారం గ్రామాలలో ఈ భూములు ఉన్నాయన్నారు. రైతులు గత 80 సంవత్సరాలుగా ఇనాం, ఎస్టేట్ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. సన్న, చిన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న ఈ భూములు ఇనాం భూములు కావటం వలన వీరికి పట్టాదారు పాసు పుస్తకాలు కానీ, ఏ ఇతర యాజమాన్య హక్కు పత్రాలు కానీ లేకపోవటం వలన వీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. సమస్యను పరిష్కరించేలా ఇప్పటికే ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం పరంగా అందించే ఎటువంటి సంక్షేమ పథకాలు, సబ్సిడి పధకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

# మనిషిని అందంగా తీర్చిదిద్దేది టైలర్

– ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 10**

టైలరింగ్ వృత్తి చాలా ఉన్నతమైందని, మనిషిని అందంగా తీర్చిదిద్దేది ఒక టైలర్ మాత్రమే అని ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి అన్నారు. మంగళవారం ఒంగోలులోని నెహ్రూ నగర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ టైలరింగ్ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ శిక్షణ కేంద్రంలో సుమారు 250 మంది కుట్టు మిషన్ పై శిక్షణ పొందుతున్నారు. శిక్షణ పొందుతున్న మహిళలకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు శ్రద్ధ తో నేర్చుకుని ప్రతి ఒక్కరూ వారి స్వయం శక్తితో నిలబడాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త ఉండాలనే ధ్యేయంతో ఇలాంటి శిక్షణ తరగతులకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మహిళా ఉపాధికి కట్టుబడి ఉందని,హ్యాండ్లూమ్ టెక్స్టైల్ మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ కార్యాలయం ఉద్యోగి చిట్టిబాబు, టైలరింగ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.





## రాజధాని మహిళలకు సంఘీభావంగా

# ఒంగోలులో మహిళల భారీ ర్యాలీ









**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలుగు మహిళలు సూచించారు. ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో ఆదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక, టీవీ ఛానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు ,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఒంగోలు నగరంలో చర్చి సెంటర్ నుండి అద్దంకి బస్ స్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది మహిళలు ,టీడీపీ అనుబంధ సంఘాల మహిళలు, జనసేన, బీజేపీ మహిళా నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ, హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య గా అభివర్ణించారు. జగన్ సతీమణి భారతి కూడా ఒక మహిళ అని అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు హితవు పలికారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ పార్టీలో మహిళలు ఉన్నా వారిని గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ఇంట్లో కూడా మహిళలు , అడ బిడ్డలు ఉన్నారు అనే విషయాన్ని ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాలి. నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. మహిళలపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు సాక్షి ప్రతినిధులు, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటన వల్ల ప్రయోజనమేమిటి?

## మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 10**

పొదిలిలో బుధవారం నాడు జరగనున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన వల్ల ప్రయోజన మేమిటని మార్కా పురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రశ్నించారు మంగళవారం నాడు ఆయన పొదిలిలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది 12 మిలియన్ల పొగాకు ఉత్పత్తి లక్ష్యం కాగా, 18 మిలియన్ల పొగాకు పండించడం జరిగిందన్నారు అయినప్పటికీ తాము ప్రత్యేక శ్రద్ధ వహించి పొగాకు రైతులతో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పండించిన పొగాకును విక్రయించుకునేలా చూస్తున్నామని చెప్పారు తమ మాటలను పరిగణలోనికి తీసుకున్న పొగాకు వ్యాపారులు కూడా సానుకూలంగా స్పందిస్తున్నారని చెప్పారు సాఫీగా జరుగుతున్న పొగాకు విక్రయాలు జగన్ రాక వల్ల రైతులకు మేలు జరగక పోవడమే గాక, ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని నారాయణరెడ్డి చెప్పారు అంతే తప్ప జగన్ పొగాకు బోర్డు సందర్శన వల్ల రైతులకు కలిగే ప్రయోజనం ఏమి ఉండదని నారాయణ రెడ్డి స్పష్టం చేశారు తన ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, మద్యం వ్యాపారం ద్వారా కోట్లు గడించడమే గాక, ఎంతోమంది పేద మద్యం ప్రియుల ఉసురుపోసుకున్న జగన్ కు హఠాత్తుగా పొగాకు రైతులపై ప్రేమ ఎందుకు పుట్టికొచ్చిందోనని నారాయణరెడ్డి అపహస్యం చేశారు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే, పూర్తి చేసినట్లు చెప్పుకున్న జగన్ లాంటి కపట బుద్ధి గలవారికి గత ఎన్నికల్లో ప్రజలు సరిగ్గా బుద్ధి చెప్పారని నారాయణరెడ్డి విమర్శించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని తెలుగుదేశ ప్రభుత్వం అమరావతి ని రాజధానిగా చేసేందుకు గట్టి కృషి చేస్తుంటే, జగన్ సొంత చానల్ ద్వారా అమరావతి వేశ్యల రాజధాని అనే అనుచిత వ్యాఖ్యలు వచ్చినప్పటికీ, వాటిని జగన్ ఎందుకు ఖండించ లేదో చెప్పాలని నారాయణరెడ్డి డిమాండ్ చేశారు రాజధాని నిర్మాణం కోసం ఎన్నో ఎకరాల భూములను ప్రభుత్వానికి ఇచ్చిన మహిళా రైతులను వేశ్యలుగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని నారాయణరెడ్డి ప్రశ్నించారు ఈ సంఘటన వల్లనే జగన్, ఆయన పార్టీకి మహిళల పట్ల ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నాయో ఇట్టే అర్థమవుతుందని నారాయణరెడ్డి ఆక్షేపించారు తన ఉనికిని చాటుకునేందుకే జగన్ పొదిలి పర్యటనకు వస్తున్నారే తప్ప, రైతుల పట్ల ఆయనకు ఏమాత్రం శ్రద్ధాసక్తులు లేవని నారాయణరెడ్డి చెప్పారు ఇప్పటికైనా జగన్, ఆయన పార్టీ నాయకులు ఇటువంటి జిమ్మిక్కులను మానుకొని, ప్రజలకు నిజమైన సేవలు అందించడం ద్వారా, ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి హితువు పలికారు ఈ సమావేశంలో మండల తెలుగుదేశం నాయకులు కూడా పాల్గొన్నారు.

## ఎస్ జి టి మ్యానువల్ కౌన్సిలింగ్ లో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్సీ శ్రీకాంత్

శ్రీకాంత్ కు అభినందనల వెల్లువ



**కందుకూరు పెన్ పవర్, జూన్ 10**


సెకండ్ గ్రేడ్ టీచర్ల కౌన్సిలింగ్ లో ఈసారి వెబ్ కౌన్సిలింగ్ కాకుండా మాన్యువల్ కౌన్సిలింగ్ కొరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించి పట్టుబట్టి నారా లోకేష్ ను ఒప్పించడంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ,కుడా చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కీలక పాత్ర పోషించి సఫలీకృతుడయ్యాడు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా సెకండ్ గ్రేడ్ టీచర్లు మాన్యువల్ కౌన్సిలింగ్ కోరుకున్నారు. టీచర్ల కోరిక మేరకు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్సీలతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక చొరవ చూపి ఎస్ జి టి ల మనోభావాలకు అనుగుణంగా మాన్యువల్ కౌన్సిలింగ్ కు మంత్రి నారా లోకేష్ ను ఒప్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సినీ హీరో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 10**

పద్మభూషణ్ గ్రహీత, ప్రముఖ సినీ హీరో, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఒంగోలులోని సాయి సరోజ్ మయూరి థియేటర్ ఆవరణలో మంగళవారం నందమూరి బాలకృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు కాట్రగడ్డ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బాలకృష్ణ పుట్టినరోజు కేకు ఆయన సీనియర్ అభిమానులు పఠాన్ హనీఫ్ ఖాన్, చావలి గోపి లు సంయుక్తంగా కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు నట వారసత్వంగా సినీ రంగంలో ప్రవేశించిన బాలకృష్ణ అనంతరం తన స్వశక్తి తో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. జానపద,



పౌరాణిక, సాంఘిక, సైన్స్ ఫిక్షన్ చిత్రాలలో నటించి తన ప్రత్యేకతను చాటుకున్నారని, ఫ్యాక్షన్ సినిమాలకు బాలకృష్ణ ఒక బ్రాండ్ అంబాసిడర్ గా నిలబడ్డారని ఆయన కొనియాడారు. బసవ రామ తారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్వహణలో.. క్యాన్సర్ పేషంట్ల సేవలో ఇండియాలో నెంబర్ – 1 గా కీర్తించడటంలో బాలకృష్ణ సేవలు అనర్వచనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారపనేని బాలు, రాజా, నాగిశెట్టి మధుసూదన్, చెన్నుపాటి. శ్రీను, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.






On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## అమలాపురం మున్సిపల్ కమిషనర్‌గా బాపట్ల నివాసి నియామకం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జోన్ 10**

అమలాపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైనందుకు బాపట్ల నివాసి శ్రీ వడాలశెట్టి నిర్మల్ కుమార్‌కు అభినందనలు! ప్రస్తుతం (అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న నిర్మల్ కుమార్ తన కొత్త పాత్రకు విస్తృత అనుభవాన్ని తెస్తున్నారు. తాడేపల్లి మరియు అతని స్వస్థలమైన బాపట్ల కమిషనర్‌గా పనిచేసిన నిర్మల్ కుమార్ నియామకం బాపట్ల ప్రజల్లో ఆనందోత్సాహాలను రేకెత్తించింది. ఆయన సాధించిన విజయం పట్ల వారు ప్రగాఢ ఆనందం మరియు గర్వాన్ని వ్యక్తం చేస్తున్నారు, ఆయన కొత్త పదవిలో విజయం కొనసాగాలని కోరుకుంటున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# లాభనష్టాలు చూడకుండా రైతుల కష్టానికి విలువ ఇవ్వండి

**రైతులు సాగుచేయకుంటే తమ కంపెనీలు ఉండవనే నిజాన్ని యాజమాన్యం, ప్రతినిధులు గుర్తించాలి.**
**ప్రతి రైతు వద్ద ఉన్న పొగాకు నిల్వలు కొనాల్సిన బాధ్యత కంపెనీలదే.**
**కంపెనీలు హామీ ఇచ్చినందునే రైతులు ఈ ఏడాది అధిక పెట్టుబడితో ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేశారు.**
**బర్లీ పొగాకు కొనుగోళ్ల సమీక్షలో రైతులు.. రైతుసంఘాలు.. బయ్యర్లు... అధికారుల సమావేశంలో ప్రత్తిపాటి.**











**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 10**

బర్లీ పొగాకు రైతులకు అన్యాయం జరిగితే ముఖ్యమంత్రి సహించరని, కూటమిప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలన్న ధృఢచిత్తంతో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి కంపెనీలు రైతుల్ని ఆదుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్లో బర్లీ పొగాకు కొనుగోళ్లపై కలెక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అత్యున్నతస్థాయి సమావేశంలో ప్రత్తిపాటి రైతులు, బయ్యర్లకు పలు కీలకసూచనలు చేశారు. తమ వద్ద ఉన్న పొగాకునిల్వలు అమ్ముకోవడానికి ఇన్నాళ్లు వేచిచూసిన రైతులకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్న ప్రత్తిపాటి, కొనుగోలుదారుల ఒత్తిడితో ఎవరూ తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని హితవుపలికారు. ప్రభుత్వ ఒత్తిడితో కొనుగోళ్లు ప్రారంభించిన కంపెనీలు.. మొక్కుబడిగా తక్కువ ధరకు కొని చేతులుదులుపుకునే ప్రయత్నాలు చేయకుండా, రైతులకు నష్టం లేకుండా చూడాలని ప్రత్తిపాటి సూచించారు. పొగాకు కంపెనీలు హామీ ఇచ్చినందునే ఈ సంవత్సరం రైతులు అధికంగా పొగాకు సాగుచేశారని, తమను నమ్మిన రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీ యాజమాన్యాలపైనే ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. లాభనష్టాలు పక్కన పెట్టి, రైతుల కష్టానికి విలువ ఇవ్వాలన్నారు. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోతే రైతులు ఎలా బతకాలని, ఎంతకాలం నష్టపోవాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

**కొనుగోళ్లలో తొలి ప్రాధాన్యత రైతులకే ఇవ్వాలి..**

ప్రభుత్వం నిర్దేశించిన రూ.12వేల ధర ప్రతి రైతుకు అందించాల్సిన బాధ్యత కంపెనీలదేనని, రైతువద్ద ఉన్న చివరి ఆకువరకు కొనేబాధ్యత తీసుకోవాలని ప్రత్తిపాటి ఆదేశించారు. సరుకు బాగాలేదని, రంగు.. నాణ్యత తగ్గిందని చెప్పకుండా ఈ సంవత్సరం రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రత్తిపాటి కంపెనీల ప్రతినిధుల్ని కోరారు. ప్రధాన కంపెనీలన్నీ రైతులకు అండగా నిలిస్తే, ప్రభుత్వం కూడా తగిన సహాయసహకారాలు అందిస్తుందన్నారు. లాభనష్టాల గురించి ఆలోచించకుండా, నష్టపోయిన రైతుల్ని ఆదుకోవడంపైనే కంపెనీలు శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. నారు ఎంపిక దశలోనే చాలామంది రైతులు నష్టపోయారని, ఇబ్బందులు..సమస్యలు అధిగమించి సాగుచేసిన రైతులకు కూడా న్యాయం చేయకపోతే ఎలాగని ప్రత్తిపాటి కంపెనీల ప్రతినిధుల్ని ప్రశ్నించారు. ఎకరాకు రూ.1.25 లక్షల నుంచి రూ.1.50 లక్షలవరకు పెట్టుబడి పెట్టారని, రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా అందివ్వకపోతే ఎలాగన్నారు. ప్రభుత్వసూచనల ప్రకారం కంపెనీలు, బయ్యర్లు పొగాకు రైతులకు న్యాయంచేయాల్సిందేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కొనుగోళ్లలో తొలిప్రాధాన్యత రైతులకే ఇవ్వాలని, వారివద్ద సరుకు లేకపోతేనే ఇతరుల వద్ద కొనాలని మాజీమంత్రి తెలిపారు. కంపెనీలు... వాటి తరుపు బయ్యర్లు వెంటనే వేగంగా కొనుగోళ్లు జరపాలని, ప్రభుత్వం కూడా 16వ తేదీ నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంబిస్తుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, మురళీ, జిల్లా అధికారులు, చిలకలూరిపేట అగ్రికల్చర్ అధికారులు, నాయకులు వీరారెడ్డి, నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మధన్ మోహన్, గట్టినేని రమేష్ , టారిష్, రైతులు పలువురు పాల్గొన్నారు.

## మహిళలను దూషించిన వారి పై అంత ప్రేమ ఎందుకు జగన్ రెడ్డి

**- ఎమ్మెల్యే గల్లా మాధవి.**





**పెన్ పవర్ గుంటూరు జూన్. 10**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో మహిళలు, పార్టీ నేతల భారీ నిరసన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మహిళలను దూషించిన కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు, సజ్జల రామకృష్ణ రెడ్డి పై జగన్ రెడ్డి, వై.యస్ భారతిలకు అంత ప్రేమ ఎందుకు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి నిలదీసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారి ఆధ్వర్యంలో లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం నుండి లాడ్జి సెంటర్ అంబేద్కర్ గారి విగ్రహం వరకు మహిళల మరియు ఎన్డీయే కూటమి నేతల భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైయస్ భారతీ, జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి, కొమ్మినేని శ్రీనివాసరావు మరియు కృష్ణం రాజులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి, లాడ్జి సెంటర్ లో సాక్షి పత్రికలను దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి రవీంద్ర, దాసరి జ్యోతి, తాళ్ళ వెంకటేశ్ యాదవ్, కనపర్తి శ్రీనివాస్ రావు, కసుకుర్తి హనుమంతురావులు మాట్లాడుతూ..... గత ఐదేళ్లూ మహిళలను అనేక ఇబ్బందులకు గురిచేసిన వైఎస్సార్సీపీ, ఆ పార్టీ ఛానల్ సాక్షి ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తోందని మహిళలు మండిపడ్డారు. ఘటనపై జగన్, ఆయన భార్య భారతీరెడ్డి కనీసం క్షమాపణ చెప్పక పోవడం దారుణమని, అమరావతి మీద మొదటి నుంచి విషం చిమ్ముతున్న సాక్షి, ఇప్పుడూ ప్రణాళిక ప్రకారం రాజధాని మహిళలపై సభ్య సమాజం తలదించుకునేలా అనుచిత వ్యాఖ్యలు చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేనీ రాజేష్ , శ్రీవల్లి, నేపకా పద్మ, చెంబెటి మణి కుమారి, లామ్ నవమి, శ్రీదేవి, విజయలక్ష్మి, శివలీల, బాల కోటమ్మ,గంటా మౌలిక,గుర్రం మల్లీశ్వరి, కూరాకుల శోభారాణి, శివ జ్యోతి, కరిమూన్, నాగురా, నంది సరస్వతీ, లంకా మాధవి, పోపూరి నరేంద్ర, తెలగతోటి సుధీర్, రాళ్లబండి రామరాజు, చిన్న మస్తాన్ వలి, లామ్ వర్ధన్ రావు, రాజీవ్ ఆనంద్,కోరంగి శ్రీను,దాసరి రమణ, దగ్గు కిరణ్, బండారు వెంకటేశ్వర రావు, సింగంశెట్టి వీరయ్య,వడ్లమూడి వెంకటేశ్వర రావు, గార్డెన్స్ శ్రీకాంత్, పఠాన్ అస్మా, చంద్ర గిరి బాబు,అబ్దుల్ రహీం, యాకోబు, గంధం చలపతి,గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు, దామంచర్ల శ్రీనివాస్,కన్నసాని బాజీ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ షావోలిన్ కంగూ అకాడమీ సమ్మర్ క్యాంప్ బెల్ట్ టెస్ట్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు అందజేత

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 10 :**

చిలకలూరిపేట: సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ విద్యార్థులు ఈ సమ్మర్ ఉచితంగా నేర్పించబడిన మార్షల్ ఆర్ట్స్ విద్యకు సంబంధించిన బెల్ట్ టెస్ట్ ప్రతిభ సర్టిఫికెట్లను అకాడమీ వారు స్థానిక రజక కమ్యూనిటి పోలు నందు కార్యక్రమం ఏర్పాటు చేసినారు. దీనికి అతిధులుగా న్యూ షావోలిన్ కుంగ్ ఫు అకాడమీ గౌరవ అధ్యక్షులు, జాతీయ బి.సి సంక్షేమసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య, ప్రముఖ న్యాయవాది దాసరి చిట్టిబాబు, లాలుదాసావాబ్ సేవాసమితి అధ్యక్షులు కరిముల్లా, అకాడమీ లీగల్ అడ్వయిజర్ పేరం నగేష్ బాబు, అడాడమీ చీఫ్ షేక్ దరియా వలి, విజయవాడ కుంగ్ ఫు మాస్టర్స్ బి. వెంకట్, రసూల్ పాల్గొని విద్యార్థులకు బెల్టులు మరియు ప్రతిభ సర్టిఫికెట్లను అందజేశారు. దాసరి చిట్టిబాబు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇలా ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో ఉచిత శిక్షణ ఇస్తూ వారిని మంచిగా ట్రైన్ చేస్తున్న మాస్టర్లను అభినందించారు.షేక్ కరిముల్లా మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా ఇలా ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం, ముఖ్యంగా ఆడపిల్లలను ఈ సమాజంలో మంచి యోధురాళ్ళుగా, సివంగులుగా వారిలోని ప్రతిభను ప్రేరేపించే విధంగా వారికి శిక్షణనిస్తూ మానసికంగా



ఆత్మరక్షణకు అవసరమైన శిక్షణను తీసుకుంటున్న విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మద్దుల వెంకట కోటయ్య మాట్లాడుతూ అకాడమీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు అకాడమీకి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి తనవంతు సహాయసహకారాలు అందజేసుకుంటూ మంచి కార్యక్రమాలను ఎప్పుడూ ప్రోత్సహించాలని, అదేవిధంగా మా అకాడమీ నిర్వహించే టోర్నమెంట్లలో మా విద్యార్థులు ఎన్నో జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో విద్యార్థులు విజేతలుగా నిలవటం అలానే మున్ముందు రోజుల్లో కూడా దీనికి సంబంధించిన ఇంకా వారికి శిక్షణకు కావలసిన కిట్లను కూడా త్వరలో అందజేయుటకు ముందుంటామని, ప్రభుత్వం గుర్తించబడినటువంటి ఊషు క్రీడను కూడా మాకు రావడం, దానికి సంబంధించిన ప్రతి విద్యార్థికి అందేవిదంగా అకాడమీ వారు ఎప్పుడూ ముందుంటారని, వారితో మేము కూడా ఉంటామని తెలియజేస్తూ ఈ నెల 14వ తారీకున జైపూర్లో జరగనున్న ఊషూ జాతీయ స్థాయి సీవియర్ టోర్నమెంటుకు వెళుతున్నటువంటి మాస్టర్ విక్రమ్, వారి విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, వారు విజేతలుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ పేరు నిలబెట్టాలని కోరారు. మాస్టర్ యడ్ల సురేష్ మాట్లాడుతూ ఒక సమ్మర్ క్యాంప్ మాత్రమే కాకుండా ప్రతిరోజు ఉదయం గం.6.00 నుండి గం.7.30 వరకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇవ్వబడుతుంది, ప్రతి తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులకు ఈ విద్యను ఇప్పించవలసినదిగా కోరారు.తదుపరి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బెల్టులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అకాడమీ మాస్టర్స్ పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, ఇన్స్ట్రక్టర్స్ యస్.కె. రబ్బాని, యం.దుర్గా ప్రసాద్, బ్లాక్ బెల్టర్స్ సాకేత్, సుధీర్, ఖమృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల పంపిణీ వేగవంతానికి కృషి శాసనసభ్యులు చదలవాడ -అరవిందబాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 10**



స్థలాల పరిశీలనలో ఆర్ డి ఒ మధులత, ఇతర రెవెన్యూ అధికారులు. నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను అందిస్తామని, ఈ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో ఐదో వార్డు, రొంపిచర్ల మండల పరిధిలోని గోగులపాడు, ఇక్కుర్తి;;గ్రామాలలో ఉన్న లేఔట్లను ఆయన పరిశీలించారు. శాసన సభ్యులతోపాటు ఆర్డీవో మధులత, రొంపిచర్ల తహసిల్దార్ బండి నిర్మల ఇతర సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో గత ప్రభుత్వం కేటాయించిన లేఅవుట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఇళ్ల స్థలాల విషయమై ఇటీవల శాసనసభ్యులు అరవిందబాబు ఆర్డివోను స్వయంగా కలిసి ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని, సమస్యలను ఆమెకు వివరించారు. గత ప్రభుత్వం ఈ లేఔట్లను వారి అనుయాయులకు, అనర్హులకు, అడ్డదిడ్డంగా పంపిణీ చేసింది. ఇక్కుర్రు పరిధిలో మున్సిపాలిటీ కి కేటాయించిన లేఔట్ లో 26 ఎకరాల్లో 1205 ప్లాట్లు, గోగులపాడు గ్రామంలో 7.63 ఎకరాలను 280 ప్లాట్లు ఏర్పాటు చేశారు. వీటన్నిటిపై శాసనసభ్యులు అరవిందబాబు అధికారులతో చర్చించారు. పంపిణీకి అవరోధాలు లేకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారు. ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా చీరాలలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, చీరాల మద్దులూరి మాల కొండయ్య

- మార్క్ ఫెడ్ ద్వారా 1.48 లక్షల క్వింటాల పొగాకు కొనుగోలు లక్ష్యం - జూన్16 నుంచి విస్తారంగా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలులు
- మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాలో ఐదు కేంద్రాలు ఏర్పాటు - రైతులకు నష్టం లేకుండా ప్రభుత్వం వేగంగా చర్యలు
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు ముగ్గు చూపేవిధంగా ప్రభుత్వం చర్యలు - రైతులను ఆదుకునేందుకే మార్క్ ఫెడ్ ను రంగం లోకి దించిన ప్రభుత్వం






**చీరాల, పెన్ పవర్, జూన్ 10**

బ్లాక్ బెర్లీ పొగాకును ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. చీరాల మండలం పేరాలలోని ఏపీ మార్క్ ఫెడ్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో నూతనంగా ఏర్పాటుచేసిన బ్లాక్ బెర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల శాసనసభ్యులు మద్దలూరి మాల కొండయ్య కలిసి రిబ్బన్ కత్తిరించి మంగళవారం ప్రారంభించారు. నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికే ఏపీ మార్క్ ఫెడ్ ని ప్రభుత్వం రంగంలోకి దించిందని కలెక్టర్ చెప్పారు. కంపెనీల మాటలు నమ్మి గుంటూరు, ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాలలోని రైతులు బ్లాక్ బెర్లీ పొగాకును సాగు చేసి మోసపోయారన్నారు. అలాంటి రైతుల క్షేమాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని బ్లాక్ బెర్లీ పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం చీరాల, పర్చూరు మండలాలలో రెండు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మరో మూడు కేంద్రాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల వద్ద 7.48 లక్షల క్వింటాళ్ల పొగాకు ఉన్నట్లు గుర్తించామన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 1.48 లక్షల క్వింటాళ్ల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి విస్తృతంగా పొగాకు కొనుగోలు చేపడుతామన్నారు. మార్క్ ఫెడ్ తోపాటు ఇతర కంపెనీలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన పొగాకును ప్రాసెసింగ్ చేసి ఏడాది వరకు నిల్వ ఉంచేలా ఏర్పాట్లు చేశామన్నారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములను ఇందుకోసం వినియోగిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రైతులు ఇలాంటి పరిస్థితులతో ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పిస్తామన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని భూముల పరిస్థితులు, భూసారం ఆధారంగా ఎలాంటి పంటలు వేయాలో పరీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను గుర్తించి మొక్కజొన్న, శనగ, వేరుశెనగ వంటి పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ఈ ఏడాది జూలై నెలలోనే కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్ఎస్పి నీరు విడుదల కానుందన్నారు. ఆ దిశగా పంటలు సాగు చేసుకునేలా రైతులను చైతన్య పరుస్తామన్నారు. పొగాకు రైతులను ఆదుకుంటాం, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య తెలిపారు. బ్లాక్ బెర్లీ పొగాకుకు గత ఏడాది క్వింటా ధర రూ.17 వేలు పలికిందని, ప్రస్తుతం రూ.7000లకు దిగజారటంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కంపెనీల మాట విని పొగాకు పంటను అధికంగా ఉత్పత్తి చేయడంతోనే ఈ సమస్య ఎదురయ్యిందన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించడానికే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పొగాకును కొనుగోలు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాపవినాశనంలో సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 10**

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ సబ్సిడీపై అందించిన వరి విత్తనాలను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోపు ప్రభుత్వం నగదు జమ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంపటి అనిత, ఘంటసాల మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాటికొండ వెంకటేశ్వరరావు (చిన్న), నీటి సంఘాల అధ్యక్షులు బోయిన నాగేంద్ర, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఏడిఏ శ్యామల, ఏవో మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అన్వర్ షరీఫ్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

## విజయ జూనియర్ కళాశాల విద్యార్థినికి షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డు



**పెన్ పవర్ జూన్ 10**

విజయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం గ్రూపులో అత్యధిక మార్కులు సాధించిన వంగర పావని మచిలీపట్నంలో సోమవారం ప్రభుత్వం వారు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ ప్రతిభా అవార్డుల కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, జెసి గీతాంజలి శర్మ, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సాల్మన్ రాజుల చేతుల మీదుగా ప్రతిభా అవార్డును అందుకున్నారు. గ్రూపులో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం (965/1000) సాధించిన వంగర పావని కి కళాశాల కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ రహీమ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ జన్మదినం...

### జనసేన నాయకులు విన్నకోట సురేష్..




పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 10:

జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ జన్మదినం సందర్భంగా మంగళగిరి సెంట్రల్ పార్టీ ఆఫీస్ లో మంగళవారం బాపట్ల నియోజవర్గ నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో వారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుత్తూ అన్ని నియోజకవర్గ ప్రాంతాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు.. జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుత్తూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడిచి డిప్యూటీ సీఎం మెచ్చిన నాయకులు ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ నేతృత్వంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం కృషి చేస్తామని తెలిపారు. నాకెంతో ఆప్తులు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి , కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజవర్గ నాయకులు కారుమూరి అంజనేష్, పసుపులేటి మహేష్,పడమటి ధర్మారావు గౌడ్, విష్ణుమొలకల చంద్రమోహన్, మడసాని బాలాజీ, అంకిరెడ్డి అనూష్, సాయిన రాంబాబు, సంగీత యేసోబు, కంచర్లపల్లి నరేంద్ర,దండుప్రోలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పదిహేను రోజులుగా మంచినీరు రాకపోతే ఏం చేస్తున్నారు..

### అధికారుల తీరుపై ఎమ్మెల్యే నసీర్ ఆసహనం..
### 15 రోజులుగా ట్యాంకర్ ఎందుకు రాలేదు ?
### కొబ్బరికాయల సాంబయ్య కాలనీలో మంచినీటి సమస్య తెలియదా ?
### 15 నిమిషాల్లో ట్యాంకర్ తెప్పించండి
### అధికారులకు ఎమ్మెల్యే నసీర్ ఆదేశం
### ఉదయాన్నే వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే




**పెన్ పవర్ గుంటూరు జూన్10**

పదిహేను రోజులుగా మంచినీరు రాకపోతే ఏం చేస్తున్నారు. ఫిట్టర్ నుంచి ఏఈల వరకు విషయం తెలియదా ? అన్ని తెలిసి కూడా ట్యాంకర్లు ఎందుకు పంపడం లేదు. 15 నిమిషాల్లో వాటర్ ట్యాంకర్ రావాలి. వచ్చే వరకు నేను ఇక్కడే ఉంటాను' అంటూ అధికారుల తీరుపై ఎమ్మెల్యే నసీర్ ఆసహనం వ్యక్తం చేశారు. వార్డుల పర్యటనలో భాగంగా మంగళవారం గుంటూరులోని కొబ్బరికాయల సాంబయ్య కాలనీలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. అక్కడ మహిళలు ఎమ్మెల్యే వద్దకు వచ్చి తమకు మంచినీటి ట్యాంకర్ రావడం లేదని తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. మంచినీటి సమస్య ఉంటే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. మళ్లీ ఇలాంటి సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంచి నీటి ట్యాంకర్ వెంటనే వస్తుందని, ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తనను సంప్రదించాలని స్థానికులకు సూచించారు. అనంతరం వార్డులోని ప్రజలతో మాట్లాడుతూ సమస్యలేమైనా ఉన్నాయా అని వాకబు చేశారు. వారు చెప్పిన విషయాలను నమోదు చేసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శానిటేషన్ పట్ల శ్రద్ధ వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ప్రతి వార్డులో సమస్యలను గుర్తించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. గతంలో ఈ కాలనీల్లో అడుగు పెట్టడానికి కూడా వీలు లేకుండా ఉండేదని, ప్రస్తుతం పరిస్థితి మారిపోయిందని చెప్పారు. రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నామని, శానిటేషన్ సమస్య రానీయకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## నరసరావుపేటలో మహిళల నిరసన ర్యాలీ



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 10:**

రెండు రోజుల క్రిందట ఒక ప్రముఖ మీడియా ఛానల్ లో అమరావతి రాజధాని మహిళల శిల హననం గురించి మాట్లాడడన్ని ఖండిస్తూ నరసరావుపేట లో నిరసన ర్యాలీ నిరవశించారు నీరసనలో మహిళలు ప్రముఖ పత్రికను తక్షణమే మూసివేయాలంటూ నినాదాలు చేసారు.మహిళలు నిరసన ర్యాలీ చేపట్టారు. మహిళలకు క్షమాపణలు తెలియజేయాలని సజ్జల రామకృష్ణరెడ్డి ని అరెస్ట్ చేయాలనీ నినాదాలు చేసారు. ర్యాలీలో మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం కండి

### కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాల్సిందే
### సిపిఐ పల్నాడు జిల్లా సెక్రెటరీ మారుతి వరప్రసాదరావు



**మాచర్ల : జూన్ 10 మంగళవారం (పెన్ పవర్ న్యూస్)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ తిరునగిరి రామాంజనేయులు మీటింగ్ హాల్లో మిద్దెపోగు బాబురావు అధ్యక్షతన జరిగిన మాచర్ల పట్టణ 16వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద విధానాలను విడనాడి మతసామరస్యాన్ని కాపాడాలని, మైనారిటీల రక్షణకు వారి హక్కులకు భంగం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తున్న సంఘ పరివార శక్తులను కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి సొంత ఇంటి కల వెంటనే నెరవేర్చాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కాలం నడుస్తున్నా హామీలు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. వయోవృద్ధులు,వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అర్హులైన వారందరికీ పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, రేషన్ కార్డులు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శు లు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ 100 సంవత్సరాల భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నదనిప్రజల కొరకు తమ ప్రాణాలను బలి ఇచ్చిందని భూమికోసం భుక్తి కోసం బడుగు జీవుల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిందని, దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రజల రైతుల కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. జూలై నెలలో జిల్లాలో మహాసభలు జరుగుతున్నందున అన్ని శాఖలు మండల మహాసభలు నిర్వహించుకునే కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణ మహాసభ విజయవంతంగా నిర్వహించామ న్నారు. అనంతరం మహాసభ మాచర్ల పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నక్రా రంగస్వామి, వెనగంటి చిన్న రామయోగి, వనపర్తి బ్రహ్మాచారి, కందుకూరి వీరబ్రహ్మాచారి, సాంబశివరావు, పెద మంగయ్య, కిరణ్, అమరయ్య, గురులింగం, రమేష్, శ్రీనివాసరావు, సాయికుమార్, మంజుల లక్ష్మయ్య, గరటారావు, చిట్టిప్రోలు అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి..!


### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల:: జూన్ 10 (పెన్ పవర్ న్యూస్ )**



కూటమి ఘన విజయం సాధించి.., ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా సాగిన లక్ష్యాన్ని చాటి చెప్పేలా నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 12, గురువారం ఉదయం 9.30 నిమిషాలకు స్థానిక శ్రీశైలం రోడ్డులోని పెద్ద ఆంజనేయస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి పార్క్ సెంటర్ వరకు సాగనున్న భారీ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్నీ మండలాలు నుంచి కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తిరుమలకు భారీగా పెరిగిన రద్దీ



**తిరుమల, జూన్ 10, (న్యూస్ పల్స్):** వేసవి సెలవులు ముగిసి మరో నాలుగురోజుల్లో పాఠశాలలు ప్రారంభంకానుండటంతో తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమల కొండపై ఎటుచూసిన భక్త జన సందోహమే కన్పిస్తోంది. సెలవుదినాలు కావడంతో భక్తుల రద్దీ కొనసాగుతోంది. తిరుమలలో ఉన్న 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతోందని టీటీడీ అధికారులు వివరించారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు దర్శనానికి 6 గంటలు పడుతోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయిస్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసం కూడా రద్దీగా మారాయి. నిన్న స్వామివారిని 88వేల2వందల57 మంది భక్తులు దర్శించుకోగా 45వేల068 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల రూపేణ శ్రీవారి హుండీకి రూ.3.68 కోట్లు వచ్చాయని తెలిపారు. ఈనెల 9 నుంచి 11వతేదీవరకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగనుంది. ఏటా జ్యేష్ఠమాసంలో మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహించనున్నారు. మొదటి రోజున శ్రీ మలయప్ప స్వామివారి బంగారు కవచాన్ని తొలగించి హోమాలు, అభిషేకాలు, పంచామృత స్నానం, తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండో రోజు ముత్యాల కవచంతో స్వామిని అలంకరిస్తారు. మూడోరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి తిరిగి బంగారు కవచాన్ని సమర్పిస్తారు. జ్యేష్ఠాభిషేకం సందర్భంగా తిరుమలకు భక్తుల రాక మరింత పెరుగుతుందని టీటీడీ అంచనా వేస్తోంది.

# జగన్ అదే తప్పు... మళ్లీ..మళ్లీ చేస్తున్నారా

**విజయవాడ, జూన్ 10, (న్యూస్ పల్స్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.... అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదాజగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చె పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

## రాజకీయాల్లోకి జూనియర్...

**విజయవాడ, జూన్ 10, (న్యూస్ పల్స్)**

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు వచ్చినప్పుడల్లా జూనియర్ ఎన్టీఆర్ అంశం తెరపైకి వస్తుంది. తాజాగా కేకే సర్వే సంస్థలో కూడా ఎక్కువ మంది జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు తేలింది. పార్టీలకు అతీతంగా ఆయనకు మద్దతు లభిస్తుందని, అదే సమయంలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రావాలని కోరుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉందని తమ సర్వేలో తేలినట్లు కేకే సంస్థకు చెందిన సర్వే తెలిపింది. అంతే కాకుండా జూనియర్ ఎన్టీఆర్ కు పద్దెనిమిదేళ్లకు పైబడిన వారు మాత్రమే కాకుండా 42 ఏళ్లకు పైబడిన వారు కూడా రాజకీయాల్లోకి వస్తే మద్దతు తెలుపుతామని చెబుతున్నారని ఆ సంస్థ సర్వే లో వెల్లడయినట్లు కేకే సంస్థకు చెందిన కిరణ్ కోటేటి తెలిపారు. 2009 ఎన్నికల తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల జోలికి రాకపోయినా ఆయన ను కావాలనుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం ఒకింత ఆశ్చర్యకరమేనని చెప్పాలి. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై చర్చ జరుగుతుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ పార్టీకి మద్దతుదారుగా లేరు. తన తాత ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి విధేయుడిగా ఉన్నానంటూ పలు మార్లు ప్రకటించిన జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే ఎందులోకి వస్తారు? తెలుగుదేశం పార్టీలో ఇప్పుడయితే ఖాళీ లేదు. ఎందుకంటే నారా లోకేశ్ యువనేతగా టీడీపీలో పాతుకుపోయారు. టీడీపీ భవిష్యత్ నేతగా ఆయన ఎమర్జ్ అయ్యారు కూడా. ఆయన టీడీపీ జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. రేపో మాపో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశాలున్నాయి. అదే సమయంలో చంద్రబాబు తర్వాత టీడీపీ వారసత్వం కూడా లోకేశ్ కు మాత్రమే చెల్లుతుంది. . ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయనకు తెలుగుదేశం పార్టీ అంటే వల్లమాలిన ప్రేమ. అదే సమయంలో నారా కుటుంబంతో అంత సఖ్యత లేదు. తన తండ్రి హరికృష్ణ నుంచి ఆ గ్యాప్ అలాగే కొనసాగుతుంది. అదే సమయంలో టీడీపీని టేకోవర్ చేసే అవకాశం కూడా లేదు. ఎవరో అభిమానులు ఆశించినంత మాత్రాన అది ఆచరణలో సాధ్యమయ్యే పనికాదు. రాజకీయం వేరు.. సిల్వర్ స్క్రీన్ వేరు. పైగా జూనియర్ ఎన్టీఆర్ ది చిన్న వయసు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ గా మరిన్ని సినిమాలు చేయాలని ఆయన ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ సమయంలో ఏపీ రాజకీయాల్లోకి వేలు పెడతారని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆయన అనేక సార్లు ఇందుకు సంబంధించిన క్లారిటీ ఇచ్చేశారు. చేర్చారు ఇప్పుడున్న సమయంలో... తనకు సినిమాలంటే పిచ్చి అని అదే సమయంలో తన తాత స్థాపించిన తెలుగుదేశం పార్టీ అంటే ప్రేమ అని చెప్పారు. అంత మాత్రాన బంగారం లాంటి అవకాశాలున్న సినీ రంగాన్ని వదులుకుని ఏదో సాధిద్దామని, సేవ చేద్దామని అయితే ఈ వయసులో ఆయన రాజకీయాల్లోకి వచ్చే అవకాశం లేదు. ఇంకా అందుకు చాలా సమయం ఉంది. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఆగమానికి కూడా సరైన సమయం కాదు. ఏపీలో పర్టిక్యులర్ గా టీడీపీ, వైసీపీ క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయి. టీడీపీ దారుణంగా దెబ్బతిన్న సమయంలోనే ఆ ఛాన్స్ జూనియర్ కు దక్కే అవకాశముంది తప్పించి ఇప్పట్లో తారక్ రాజకీయ తెరపై మెరిసే అవకాశం లేదన్నది మాత్రం వాస్తవమని విశ్లేషణలు వెలువడుతున్నాయి.

# శభాష్ మాధవీలత...

**హైదరాబాద్ పెన్ పవర్:** కాశ్మీరాన్ని భారత దేశంతో కలపాలనే శతాబ్దాల కల సాకారమైంది. చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తయింది. ఎప్పుడో 132 ఏళ్లకు పూర్వం ఆనాటి రాజరిక పాలకులు కన్న కలను ఈ నాటి ప్రజాస్వామ్య ప్రభుత్వం సాకారం చేసింది.

జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన చీనాబ్ రైల్వే వంతెనను ఇటీవలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా గుర్తింపు పొందిన చీనాబ్ వంతెన ఒక సాకేతిక అద్భుతం. భారత రైల్వే చరిత్రలో ఇదొక మైలురాయి. అంతే కాదు ప్రపంచం ఎదుట మనం భారతీయులం తలెత్తుకుని నిలిచేలా చేసిన మరో సాంకేతిక అద్భుతం చీనాబ్ వంతెన నిర్మాణం.అత్యంత కఠిన వాతావరణ పరిస్థితులు, భౌగోళిక సంక్లిష్టతలు ఉన్న శివాలిక్ పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ చీనాబ్ నదిపై ఈ వంతెనను నిర్మించారు. వంతెన అంటే వంతెన కాదు.. అదొక ఇంగినీరింగ్ అద్భుతం.. చీనాబ్ నదీగర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో నిర్మించిన చీనాబ్ వంతెన, ప్రపంచ పర్యాటక వింతల్లో ఒకటిగా పేర్కొనే పారిస్‌లోని ఐఫిల్ టవర్ ను తలదన్నేలా నిర్మితమైన మహాద్భుతం. అవును ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో చీనాబ్ వంతెన నిర్మాణం అయింది.ఇలా చెప్పుకుంటూ పోతే చెప్పుకోలేనన్ని వింతలు, విశేషాల సమాహారం చీనాబ్ బ్రిడ్జి. ఈ ఆలోచన సాకారం కావడానికి ఏకంగా 132 ఏళ్లు పట్టింది. 1,315 మీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి ఇంతకాలం పట్టిందంటేనే అది ఎంతటి కష్ట సాధ్యమైన కార్యమో వేరే చెప్పనక్కర లేదు. అంతే కాదు ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయగల సామర్థ్యం మనకు ఉందని ప్రపంచానికి చాటి చెప్పిన మహాద్భుతం.నిజానికి.. ఇది ఈనాటి ఆలోచన కాదు. దేశ విభజనకు ముందు అప్పటి కాశ్మీర్ రాజు రాజా హరిసింగ్ ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లైన్ నిర్మాణం కోసం తొలి అడుగు వేస్తే.. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలకుల కాలంలో.. స్వాతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ మొదలు మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు, రాజా హరిసింగ్ కలను సాకారం చేసేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు,, అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రూ.50 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేశారు. కానీ, అది అమలు కాలేదు. ఇప్పుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.43,800 కోట్ల వ్యయంతో రాజా హరిసింగ్ కలను సాకారం చేసింది. ఆ రోజున.. ఆ మార్గంలో స్టీమ్ ఇంజిన్ రైలు చాలని అనుకుంటే, ఈ రోజున అదే మార్గంలో వందే భారత్ రైలు పరు గులు తీస్తోంది.ప్రదాని నరేంద్ర మోదీ మొదలు మన దాకా.. అందరం సగౌరవంగా తలెత్తుకుని నిలిచామంటే.. అసాధ్యాలను సుసాధ్యం చేసి.. ఇంతటి మహాద్భుతాన్ని మన ముందు నిలబెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. సాకేతిక సాంకేతిక విజ్ఞానాన్ని వడపోసిన మేథా యోధుల మొదలు, రాళ్లెత్తిన కూలీల వరకూ.. ఎందరో.. ఎందరెందరో ఉన్నారు. అలాంటి వారిలో జి. మాధవీలత ఒకరు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాక్ ఇంజనీరింగ్ నిపుణురాలు. మాధవిలత ఈ ప్రాజెక్టుపై జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా 17 సంవత్సరాలు పని చేశారు. నిర్మాణం సవాళ్లతో నిండిపోయింది, అయినా ఆమె, తమ బృందంతో కలిసి వీచే ఎదురు గాలులను సవాలుగా తీసుకుని ఎదురు నిలిచి, డిజైన్ యాజ్ యు గో విధా నంలో,ప్రపంచాన్ని అబ్బురపరిచే, ఇంజనీరింగ్ అదుతాన్ని ఆవిష్కరించారు.. చీనాబ్ వంతెన ప్రణాళిక 2005 లో ప్రారంభమైంది, 2022 లో ట్రయల్ రన్ పూర్తయింది. నిజానికి.. ఈ ప్రాజెక్ట్ పుర్తయిందంటే.. అందుకు, ప్రధాన కారణం మాధవీలత. కొండలు గుట్టలను పిండి చేస్తూ.. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ.. అద్భుత నిర్మాణాలతో ముందుకు సాగిన మాధవీలత.. 17 ఏళ్ల చారిత్రక చీనాబ్ నిర్మాణ ప్రయణాన్ని మాటల్లో వర్ణించడం సామాన్యులకు సాధ్యం కాదు. అందుకే.. ఆమె మాటల్లోనే చెప్పాలంటే.. చీనాబ్ వంతెన వంటి సివిల్ ఇంజనీరింగ్ అద్భుత నిర్మాణం, ప్రణాళిక రూపకల్పనతో మొదలైన తొలి అడుగు నుంచే సవాళ్ళను ఎదుర్కొంది. ప్రతి అడుగులోనూ అవరోధాలు ఎదురయ్యాయి. ముదుకు సాగే కొద్దీ, భౌగోళిక పరిస్థితిలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్ళను ముందుంచాయి. నిరంతరం మారుతున్న భౌగోళిక, భూసాంకేతిక పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుంటే.. ముందుగా నిర్దేశించుకున్న ప్రణాళిక ఆధారంగా, ముందుగా నిర్ణయించిన పరిష్కారాలతో బలమైన డిజైన్ రూపొందించడం అసాధ్యంగా మారిందని ఆమె ఇటీవల ఒక పత్రికలో రాసిన వ్యాసంలో, వివిధ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో పేర్కొన్నారు. అందుకే.. డిజైన్ యాజ్ యు గో విధానం ఎంచుకుని ముందుకు సాగినట్లు చెప్పారు. డిజైన్ యాజ్ యు గో విధానం అవలబించడం వల్లనే నిర్మాణం పూర్తయిందని వివరించారు. నిటారుగా నిలిచిన ఎత్తైన రాతి కొండులు, ఏటవాలుగా నేలకు వాలిన పర్వత శ్రేణులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులను సాగించడం, ముఖ్యంగా స్థంభాల పునాదులు నిర్మించడం ఒక ప్రధాన సవాలుగా మారిందని చెప్పారు. అయితే.. దృఢ చిత్తంతో ముందుకుసాగి అసాధ్యాలను సుసాధ్యం చేశామని మాధవీ లత చెప్పారు. నిజానికి.. చీనాబ్ వంతెన సాకారం చేయడంలో.. మెయిన్ పిల్లర్ పాత్రను పోషించిన మాధవీలతతో పాటుగా మరెందరో చేసిన కృషి అసాధారణం, అత్యద్భుతం. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలోని యడుగుండ్లపాడు గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన మాధవి, %జీఛీఖ% నుంచి %దీ.ఎవష్త్ర, చీ×ు% వరంగల్ నుంచి %వీ.ఎవష్త్ర% (గోల్డ్ మెడల్), %××ు% మద్రాస్ నుంచి %ూష్ట.ణ% (2000) పూర్తి చేశారు. 2003 నుంచి %××ూఎ%లో ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ నుంచి బెస్ట్ ఉమెన్ జియోటెక్నికల్ రీసెర్చర్ అవార్డు సైతం అందుకున్నారు. 2022లో భారతదేశంలోని టాప్ 75 ఉమెన్ ఇన్ %ుజుూవీ%లో చోటు దక్కించుకున్నారు.ప్రస్తుతం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో జియోటెక్నికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. IIScలో

మొదటి మహిళా ఫ్యాకల్టీగా, జియోటెక్నికల్ ఇంజనీరింగ్ భవనంలో మహిళల కోసం టాయిలెట్ సౌకర్యం కోసం మాధవీలత పోరాడారు. ఆమె ల్యాబ్‌ను మహిళా విద్యార్థులకు సమాన అవకాశాల కల్పనకు కృషి చేశారు. 2007లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి టీచర్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అవార్డును మాధవీలత అందుకున్నారు. తెలుగు సంతతికి చెందిన మాధవి లత, ఒకప్పుడు డాక్టర్ కావాలని కలలు కన్నారు. కానీ ఇంజనీరింగ్ వైపు మళ్ళీ చినాబ్ వంతెన నిర్మాణంలో చారిత్రక విజయాన్ని సాధించారు.అందుకే.. ప్రదాని మోదీ.. ఈ అద్భుత సృష్టిలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ పేరు పేరున అభినందించారు. ముఖ్యంగా.. ప్రధాని మోదీ చీనాబ్ వంతెనను ప్రారంభించిన వెంటనే మాధవీ లతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, చీనాబ్ వంతెన నిర్మాణంలో మాధవిలత, ఆమె బృందం చేసిన కృషికి దేశం మొత్తం గర్విస్తోందని అన్నారు. ప్రధాని సహా పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న మాధవీలత అనేక పురస్కారాలను అందుకున్నారు. మాధవీలత ప్రస్తుతం సెంటర్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమెకు సహజంగానే, దేశం సెల్యూట్ చేస్తోంది

# లోకేష్ కు త్వరలో ప్రమోషన్.. హింట్ ఇచ్చిన చంద్రబాబు

**హైదరాబాద్ పెన్ పవర్:**

నారా లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? లేకుంటే ఏకంగా జాతీయ అధ్యక్ష పదవి ఇస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో అదే చర్చ నడుస్తోంది. మహానాడు వేదికగా కీలక ప్రకటన ఉంటుందని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణులు జిల్లాల నుంచి తీర్మానాలు చేసి పంపాయి. మహానాడు వేదికగా ప్రకటనే తరువాయి అన్నట్టు పరిస్థితి ఉండేది. అయితే మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణులు తీవ్ర నిరాశలో మునిగిపోయాయి. అయితే ఇప్పుడు లోకేష్ భవిష్యత్తుపై ఆయన తండ్రి, సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నర్మగర్భంగా మాట్లాడారు.చంద్రబాబు ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. పార్టీలో ఏకాభిప్రాయ సాధనకు ప్రయత్నిస్తారు. పార్టీలో ఎటువంటి వ్యతిరేకత రాకుండా చూసుకుంటారు. లోకేష్ విషయంలో కూడా చంద్రబాబు ఆలోచన అదే. లోకేష్ విషయంలో పార్టీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు ఉండేవి. ఆయన నాయకత్వం పై అప నమ్మకం ఎక్కువగా ఉండేది. కానీ వాటన్నింటినీ అధిగమించి తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్. అయితే ఆ పరిస్థితిని అనుకూలంగా మార్చింది మాత్రం



చంద్రబాబు. తండ్రి నుంచి సహనం, మంచి లక్షణాలను అలవరచుకున్నారు నారా లోకేష్. మరోవైపు పార్టీ శ్రేణుల అభిమానాన్ని కూడా చూరగొంటున్నారు. పార్టీలో పదవితో సంబంధం లేకుండా.. టిడిపిని ఒంటి చేత్తో నడిపిస్తున్నారు నారా లోకేష్.మహానాడుల లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి విపరీతంగా వినిపించింది. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు అని ఎక్కువమంది సీనియర్లు కూడా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. పార్టీలో విస్తృత చర్చ జరగాలని.. అందరి ఆమోదంతోనే లోకేష్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలన్నది చంద్రబాబు అభిప్రాయం.

అందుకే మహానాడు వేదికగా ఆ ప్రకటనకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. కుటుంబం నుంచి కూడా ఎటువంటి అభ్యంతరాలు లేవు. లోకేష్ కు పోటీ కూడా లేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ టీం తయారవుతోంది. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన యువ నేతలు లోకేష్ చుట్టూ ఇప్పుడు ఉన్నారు. అందుకే పార్టీ పగ్గాలు ముందుగా అప్పగించాలన్న డిమాండ్ వచ్చింది. అయితే పార్టీ శ్రేణులతో పాటు ప్రజల్లో బలమైన చర్చ నడిచింది. ఈ విషయంలో చంద్రబాబు వ్యూహం వర్కౌట్ అయినట్లు తెలుస్తోంది.

ఓ ఇంటర్వ్యూలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి అని ప్రశ్న రాగా చంద్రబాబు తనదైన రీతిలో స్పందించారు. అందుకు చాలా సమయం ఉందని మాట్లాడారు. నాయకుడిగా తన ముద్ర చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పని చేస్తే తప్పకుండా అనుకున్నది సాధించగలరని కూడా అభిప్రాయపడ్డారు. పార్టీలో లోకేష్ పాత్రను గుర్తు చేసేలా చంద్రబాబు వ్యాఖ్యానాలు సాగాయి. ఈ విషయంలో నేరుగా స్పష్టత ఇవ్వకపోయినా.. కష్టపడి పని చేయడం ద్వారా భవిష్యత్తులో లోకేష్ అందరి ఆమోదంతో నాయకత్వ బాధ్యతలు తీసుకుంటాడని మాత్రం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆ దిశగా సంకేతాలు ఇచ్చారు.

# కలకలం రేపుతున్న ఉత్తరాంధ్ర సర్వే

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. ఈనెల 12 నాటికి ఏడాది పాలన పూర్తి కానుంది. గత ఏడాది అదే రోజు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, మరో 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలనా బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఏడాది కాలంలో ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంది. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. ఈ నెలలో కీలకమైన రెండు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సిద్ధపడింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. అయితే వారి విషయంలో ప్రజల నుంచి సానుకూలత వస్తోంది. కానీ ఎమ్మెల్యేల పనితీరుపై మాత్రం వ్యతిరేకత పెరుగుతోంది. ఈ విషయాన్ని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. కూటమి ఎమ్మెల్యేలపై క్రమేపి వ్యతిరేకత పెరుగుతోందని హెచ్చరిస్తున్నాయి. వైసిపి హయాంలో కూటమికి అనుకూలంగా ఫలితాలు ఇచ్చిన రైజ్ సర్వే సంస్థ.. ఇప్పుడు కూటమికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని సర్వే వివరాలు వెల్లడించడం విశేషం. సదరు సర్వే ప్రతినిధి ప్రవీణ్ పుల్లట ప్రాంతాలవారీగా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు ఇస్తున్నారు. తాజాగా ఉత్తరాంధ్రకు సంబంధించి సర్వే వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్రలో 34 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు, ఉమ్మడి విజయనగరంలో 9, ఉమ్మడి విశాఖ జిల్లాలో 15 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో 34 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి కూటమి 32 చోట్ల విజయం సాధించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండు చోట్ల మాత్రమే గెలుపొందింది. శ్రీకాకుళం తో పాటు విజయనగరంలో టిడిపి కూటమి క్లీన్ స్వీప్ చేసింది. పార్లమెంట్ స్థానాలను సైతం టిడిపి కూటమి గెలుచుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అరకు పార్లమెంటు స్థానంతో సరిపెట్టుకుంది. అయితే ఇప్పుడు ఉత్తరాంధ్రలో టిడిపి కూటమి ఎమ్మెల్యేలపై ప్రజల్లో ఒక రకమైన అసంతృప్తి నెలకొని ఉందని రైజ్ సర్వే ఫలితాలు చెబుతున్నాయి. సగానికి పైగా ఎమ్మెల్యేలు వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ పుల్లట సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. దీంతో ఇది టిడిపి కూటమికి మింగుడు పడని అంశంగా మారింది.32 మంది టిడిపి కూటమి ఎమ్మెల్యేలు 17 మంది పై అసంతృప్తి ఉందని తాజాగా ఈ సర్వే వెల్లడించింది. అయితే ఓ 9 మంది ఎమ్మెల్యేలపై మాత్రం తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఏడాది పాలన సందర్భంగా ప్రవీణ్ పుల్లట ఈ సర్వే ఫలితాలను ం

వెల్లడించారు. నాలుగు ప్రాంతాల నుంచి వ్యతిరేకత ఎదుర్కొంటున్న మొత్తం ఎమ్మెల్యేల జాబితా మీకోసం అంటూ ఆయన హింట్ ఇచ్చారు. త్వరలో మిగిలిన మూడు ప్రాంతాల లెక్కలను విడుదల చేసేందుకు తమ రైజ్ సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీంతో టీడీపీ కూటమి శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. గతంలో ఇదే సంస్థ కూటమికి అనుకూల ఫలితాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.అయితే ఇటీవల వరుసగా వస్తున్న సర్వేలు చూస్తే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత వుంటోంది. కానీ అదే సమయంలో ప్రభుత్వంపై కొంత సానుకూలత కనిపిస్తోంది. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ చక్కగా పనిచేస్తున్నారని సర్వేల్లో తేలుతోంది. అయితే ప్రభుత్వ నిఘా వర్గాలు, అంతర్గత సర్వేలతోనే సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలకు గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. పనితీరు మార్చుకోవాలని సూచిస్తున్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు గట్టిగానే మాట్లాడారు. మొత్తానికైతే ఈ సర్వే ఫలితాలు కూటమికి మింగుడు పడడం లేదు

## ఇంగ్లాండ్ సిరీస్‌కు దక్కని ఛాన్స్: కుటుంబంతో కలిసి క్రికెట్ ఆడుతోన్న మహ్మద్ షమీ





**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20వ తేదీ నుంచి భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ మొదలు కానుంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌కు టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమీకి జట్టులో చోటు దక్కలేదు. ఫామ్ లేమి, ఫిటినెస్ వంటి కారణాలతో బీసీసీఐ షమీని పక్కన పెట్టింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్?లో సన్ రైజర్స్ హైదరాబాద్ తరుపున భారీ అంచనాలతో బరిలోకి దిగిన షమీ పూర్తిగా నిరాశపర్చాడు. షమీ విఫలం కావడంతో మధ్యలోనే అతడి జట్టు నుంచి తప్పించింది ఎస్ఆర్‌హెచ్.

ఐపీఎల్?లో అట్టర్ ప్లాఫ్ షో కూడా ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్?కు షమీకి చోటు దక్కకపోవడానికి ఒక కారణం. ఇంగ్లాండ్ సిరీస్‌కు ఎంపిక కాకపోవడంతో దొరికిన సమయాన్ని షమీ ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తున్నాడు. సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి బ్యాక్ యార్డ్ క్రికెట్ ఆడాడు. టీమిండియా ఐకానిక్ బ్లూ జెర్సీ ధరించి బ్యాటింగ్, బౌలింగ్ చేశాడు. స్వతహాగా బౌలరైన షమీ బ్యాటింగ్‌లో వెరైటీ షాట్లు ఆడి అలరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇన్స్ స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు షమీ. "ఈ రోజు కుటుంబంతో కలిసి మైదానంలో సరదాగా గడిపాను" అని రాసుకొచ్చాడు. ఈ వీడియోలో షమీ టీమిండియా బ్లూ జెర్సీ కలర్ దుస్తులు ధరించడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బ్యాక్‌యార్డ్ క్రికెట్ కూడా టీమిండియా జెర్సీ కలర్ డ్రెస్ ధరించి ఆడటం క్రికెట్ పట్ల ఆయనకున్న ప్రేమను ప్రతిబింబిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. గ్రౌండ్?లోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా క్రికెట్ ఆటగాళ్ల జీవితంలో భాగంగా ఉంటుందనడానికి ఇదే నిదర్శనమం టున్నారు. మరికొందరు కమ్ బ్యాక్ షమీ సార్.. మిమ్మల్ని మళ్లీ గ్రౌండ్‌లో చూడాలని కామెంట్లు పెట్టారు. టెస్టు క్రికెట్ లోకి మీరు తిరిగి రావాల్సిన సమయం ఆసన్నమైందని మరికొందరు కోరుకుతున్నారు.

## నికోలస్ పూరన్ షాకింగ్ నిర్ణయం.. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై!



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ నికోలస్ పూరన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు ఇస్తున్నట్లు బాంబ్ పేల్చాడు. అంతర్జాతీయ టెస్టు, వండే, టీ20లకు వీడ్కోలు ఇస్తున్నట్లు సోమవారం (జూన్ 9) ప్రకటించాడు. కేవలం 29 ఏళ్లకే రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని షాకింగ్ కు గురిచేసింది. సౌత్ ఆఫ్రికా కీపర్-బ్యాటర్ హెన్రీ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన రోజుల వ్యవధిలోనే పూరన్ కూడా అదే దారిలో రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ అభిమానులను షాకింగ్ కు గురిచేస్తోంది. అయితే పూరన్ ఫ్రాంఛైజ్ క్రికెట్ ను కొనసాగిస్తానని ప్రకటించాడు. అంటే ఐపీఎల్ లాంటి మెగా టోర్నీలు మాత్రం ఆడనున్నాడు.

ఎంతో ఆలోచించాక రిటైర్మెంట్ తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చానని ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు పూరన్. ఇది చాలా కష్టమైన నిర్ణయమే అయినప్పటికీ.. పర్సనల్ లైఫ్, ఫ్యామిలీని దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నాడు.క్రికెట్ తనకు ఎంతో ఇచ్చిందని, ఎన్నో జ్ఞాపకాలు, అనుభవాలు ఉన్నాయని తెలిపాడు. వెస్ట్ ఇండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం అదృష్టంగా పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం, గ్రౌండ్ లో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. ఆ ఉద్వేఘ్నమైన క్షణాలను ఎప్పటికీ మరువలేనని చెప్పాడు పూరన్. ఇంతటి ప్రేమ, అభిమానాన్ని పంచిన ఫ్యాన్స్ కు రుణపడి ఉంటానని ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు.

**పూరన్ కెరీర్ లో ముఖ్యాంశాలు :**

నికోలస్ పూరన్ 2016 సెప్టెంబర్ లో వెస్టిండీస్ తరఫున అంతర్జాతీయ క్రికెట్ లోకి ప్రవేశించాడు. మొత్తం 61 వన్డేలు ఆడిన పూరన్ 1983 పరుగులు చేశాడు. 2023 జులై తర్వాత ఇంటర్నేషనల్ వండే మ్యాచ్ ఆడలేదు. అదేవిధంగా 106 టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు. దీంతో కరీబియన్ %%20 లో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ గా పూరన్ రికార్డు సృష్టించాడు. 136.39 స్ట్రైక్ రేట్ తో ఈ స్కోర్ సాధించడం విశేషం. పూరన్ 2022లో టెస్టు కెప్టెన్ గా సేవలు అందించాడు. అయితే ఆస్ట్రేలియాలో జరిగిన వండే వరల్డ్ కప్ లో ఫస్ట్ రౌండ్ లోనే వెస్టిండీస్ ఇంటి ముఖం పట్టడంతో కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఇక పూరన్ ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు. టీ20ల్లో మాత్రం పూరన్ సూపర్ ఫామ్ కొనసాగిస్తూనే వచ్చాడు. లాస్ట్ ఐపీఎల్ సీజన్ లో 36 సిక్సర్లు కొట్టి ఆ సీజన్ లో అత్యధిక సిక్సర్ల వీరుడిగా రికార్డుకెక్కాడు. 2025 ఐపీఎల్ లో కూడా 40 సిక్సులతో మోత మోగించాడు.

## ఆర్సీబీని అమ్మేయనున్నారా? తొలి టైటిల్ గెలిచిన తర్వాత కీలక పరిణామం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో బలమైన అభిమానగణం కలిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫ్రాంచైజీ యాజమాన్యం మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్సీబీ జట్టు తమ మొట్టమొదటి ఐపీఎల్ టైటిల్‌ను కైవసం చేసుకున్న కొద్ది కాలానికే, దాని మాతృసంస్థ, బ్రిటిష్ మద్యం తయారీ దిగ్గజం డయాజియో పీఎల్‌సీ, ఈ ఫ్రాంచైజీలో తమ వాటాను విక్రయించే దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

డయాజియో పీఎల్‌సీ, తన భారతీయ అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ ద్వారా ఆర్సీబీ ఫ్రాంచైజీని కలిగి ఉంది. ప్రస్తుతం ఆర్సీబీలో తమ వాటాను పాక్షికంగా గానీ లేదా పూర్తిగా గానీ విక్రయించేందుకు ఉన్న అవకాశాలపై కంపెనీ సంభావ్య సలహాదారులతో ప్రాథమిక దశ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆర్సీబీ ఇటీవల ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలవడంతో జట్టు బ్రాండ్ విలువ, వాణిజ్య ఆకర్షణ గణనీయంగా పెరిగాయి. ఈ నేపథ్యంలోనే డయాజియో ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

ఐపీఎల్ జట్ల విలువలు అమాంతం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు 2 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐపీఎల్ లీగ్ వాణిజ్యపరంగా వేగంగా వృద్ధి చెందుతుండటం కూడా ఈ అధిక విలువకు కారణంగా నిలుస్తోంది. ప్రపంచంలోని ఎన్ఎఫ్ఎల్, ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ వంటి పెద్ద క్రీడా లీగ్‌లతో పోల్చదగిన స్థాయికి ఐపీఎల్ చేరుకుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ వాటా విక్రయ ఆలోచన వెనుక పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఐపీఎల్ వంటి ప్రధాన క్రీడా ఈవెంట్‌ల సమయంలో మద్యం ప్రకటనలపై కఠినమైన ఆంక్షలు విధించాలని భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుంచి డయాజియోపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి తోడు కంపెనీకి అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలో ప్రీమియం మద్యం అమ్మకాలు తగ్గడం ప్రపంచవ్యాప్తంగా వ్యయ నియంత్రణ చర్యలు కూడా ఈ నిర్ణయానికి దారితీసి ఉండవచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మొదట మద్యం వ్యాపారి విజయ్ మాల్యా యాజమాన్యంలో ఉన్న ఆర్సీబీ, ఆయన స్పిరిట్స్ వ్యాపారాన్ని డయాజియో స్వాధీనం చేసుకున్న తర్వాత వారి నియంత్రణలోకి వచ్చింది. భారత క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ జట్టులో ఉండటం ఆర్సీబీ వాణిజ్య విలువను మరింత పెంచింది. ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఫాలోయింగ్ ఉంది. అయితే, ఈ వాటా విక్రయానికి సంబంధించిన వార్తలపై డయాజియో గానీ, యునైటెడ్ స్పిరిట్స్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ, ఇటీవలి ఐపీఎల్ విజయం తర్వాత ఫ్రాంచైజీని నగదుగా మార్చుకునే మార్గాలను మద్యం దిగ్గజం చురుకుగా అన్వేషిస్తోందని అంతర్గత వర్గాలు సూచిస్తున్నాయి. ఈ పరిణామం ఐపీఎల్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



ఆకాన్షా రంజన్ దానిని క్లాసీగా మరియు చిక్‌గా ఉంచుతుంది





మృణాల్ చంపలేని ది ఏదైనా ఉందా?

## సూపర్ హిట్టు వచ్చినా ఆమెను పట్టించుకోరేంటి..?

టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది.ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు.సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు.ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com